DATE: 09-02-2022

prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 228

పేజీలు - 10
వెల: రూ 5/-

బుధవారం 09 ఫిబ్రవరి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



జిల్లాల్లో జిల్లా జడ్జీ కోర్టులు
ఇక ప్రజలకు సత్వర న్యాయం లక్ష్యంగా కోర్టులు

5లో



తెలంగాణకు బిజెపి ముందునుంచీ వ్యతిరేకమే
ప్రధాని మోడీ వ్యాఖ్యలుమరోమారు రుజువు చేశాయి

5లో

## సరైన పద్ధతిలో తెలంగాణ, ఏపీ

# విభజన జరగలేదు

ఉమ్మడి ఏపి విభజనలో కాంగ్రెస్ తీరు అభ్యంతరకరం

హడావిడి నిర్ణయంతో ఆ రాష్ట్రాల్లో అనేక సమస్యలు

బీజేపీ మూడు రాష్ట్రాల ఏర్పాటులో సమస్యలు లేవు

రాజ్యసభలో మరోమారు విభజనపై మోడీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి8: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనపై ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యసభలో మాట్లాడిన ఆయన.. అనేక అంశాలపై స్పందించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన సరిగ్గా చేసి ఉంటే ఇలాంటి సమస్యలు ఉండేవి కావన్నారు.. మరోవైపు.. రాష్ట్ర విభజనకు మేం వ్యతిరేకం కాదని అంటూనే.. రాజకీయ స్వార్థం కోసం ఏపీని హడావుడిగా విభజించారని ఆరోపించారు. అయితే విభజిత రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మలేదన్నారు. అయితే విభజన కోసం అనుసరించిన పద్ధతి సరికాదన్నారు.. తలుపులు మూసి పేపర్ స్ప్రే కొట్టారని నాటి ఘటనలను గుర్తుచేశారు.. ఎలాంటి చర్చ జరగకుండానే విభజన బిల్లును ఆమోదించారని విమర్శించారు.. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. యూపీఏ 2 ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా కాంగ్రెస్

- మిగతా 2లో

## రామానుజాచార్యుని సందేశం

# స్ఫూర్తిదాయకం



- సమతామూర్తి దర్శనంతో తనలో చైతన్యం పెరిగింది
- సనాతన ధర్మం ఒడిదుడుకులకు లోనయినా ఆగడం లేదు
- ముచ్చింతల్ సహస్రాబ్ది వేడుకల్లో పాల్గొన్న అమిత్ షా
- స్వాగతం పలికి వివరాలు వెల్లడించిన చినజీయర్ స్వామి
- దేశంలో ప్రసిద్ధ క్షేత్రంగా సమతా కేంద్రం
- కులం, మతం, జాతి భేదం లేకుండా దర్శించుకోవాలి
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

హైదరాబాద్,ఫిబ్రవరి8: రామానుజాచార్యుని సందేశం స్ఫూర్తిదాయకమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. సమతామూర్తి రామానుజ విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రవచన మండపంలో భక్తుల నుద్దేశించి ప్రసంగించారు. . స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రతిమను దూరంనుంచి చూస్తే ఆత్మకు శాంతి చేకూరుస్తుందన్నారు. రామానుజా చార్యుడి సమతామూర్తిని దర్శించుకున్న తర్వాత తనలో చైతన్యం పెరిగిందని తెలిపారు. అనేక యుగాల వరకు సనాతన ధర్మ పరిరక్షణకు ఈ రామానుజాచార్యుడి విగ్రహం ప్రేరణ ఇస్తుందన్నారు. సనాతన ధర్మంలో జీవుడే సత్యం అన్నది వ్యక్తమవుతుందని పేర్కొన్నారు. రామాయణ, భారత కాలాలనుంచి నుంచి ఇప్పటివరకు సనాతన

- మిగతా 2లో



## విమర్శలు కాదు.. ప్రశ్నలకు జవాబులేవీ

ప్రధాని మోడీకి కాంగ్రెస్‌తో పాటు నిజాలన్నా భయమే

ప్రధాని విమర్శలపై విరుచుకుపడ్డ రాహుల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8: పార్లమెంట్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై చేసిన విమర్శలకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ అంటే ప్రధాని మోదీకి చెప్పలేని భయమని, సత్యానికి కూడా మోదీ జంకుతారని ఎద్దేవా చేశారు.

- మిగతా 2లో



## మేడారం జాతరకు రండి

సిఎం కెసిఆర్‌కు ఆహ్వాన పత్రిక అందచేత

హైదరాబాద్,ఫిబ్రవరి8: మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఫిబ్రవరి 16 నుంచి ప్రారంభమౌతున్న సందర్భంగా.. జాతరకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఆహ్వాన పత్రం అందచేశారు. మంగళవారం ప్రగతి భవన్‌లో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,

- మిగతా 2లో

## సామాన్యుడిపై మరింత భారం

మళ్లీ పెరిగిన సిమెంట్ ధరలు

బస్తాపై రూ. 20 నుంచి రూ.50 వరకు ధర పెంపు

2లో



# ఎలాంటి ఆంక్షలు లేవు

## రాష్ట్రంలో కరోనా థర్డ్‌వేవ్ ముగిసింది

ప్రజలు మాస్కులు ధరిస్తూ జీవితం గడపాలి

ఉద్యోగులకు ఇక వర్క్‌ఫ్రమ్ హోమ్ అక్కర్లేదు

టీకా తీసుకున్న వారిలో కరోనా ప్రభావం తక్కువ

సత్ఫలితాలు ఇచ్చి ఇంటింటి ఫీవర్‌సర్వే

విద్యాసంస్థలను పూర్తిగా తెరుచుకోవచ్చు

మరో వేరియంట్ రాదు.. వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధం

ఎలాంటి కోవిడ్ ఆంక్షలు లేవన్న వైద్యారోగ్య శాఖ

వివరాలు వెల్లడించిన ప్రజారోగ్య సంచాలకులు శ్రీనివాస్ రావు



హైదరాబాద్,ఫిబ్రవరి8: తెలంగాణలో కరోనా థర్డ్ వేవ్ ముగిసిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇక మరో వేరియంట్ ఇప్పట్లో వచ్చే అవకాశం కూడా లేదని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. కరోనా పరిస్థితులపై శ్రీనివాస్ రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జనవరి 28న థర్డ్ వేవ్ ఉధృతి ముగిసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎలాంటి కొవిడ్ ఆంక్షలు లేవని చెప్పారు. కరోనా కేసులు తగ్గుముఖం పట్టాయని స్పష్టం చేశారు. వారంరోజుల్లో వందలోపే కేసులు నమోదు అవుతాయన్నారు. టీకా తీసుకున్న వారిలో ప్రభావం తక్కువగా ఉందన్నారు. రాష్ట్రంలో పాజిటివిటీ రేటు

- మిగతా 5లో

# తెలంగాణపై అక్కసు

## తెలంగాణ ఎదుగుదలను ఓర్వని ప్రధాని మోడీ

- విభజనను రాజకీయం చేయడం దారుణం
- ఏడేళ్లుగా ఏ ఒక్క హామీని నెరవేర్చని ప్రధాని
- బీజేపీ తీరును ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపు
- పార్లమెంటులో ప్రధాని వ్యాఖ్యలపై హరీష్ మండిపాటు
- 2004లో ఎందుకు తెలంగాణ ఇవ్వలేదని ప్రశ్న
- సిద్ధిపేట జిల్లాలో పలుకార్యక్రమాలకు శ్రీకారం



సిద్దిపేట,ఫిబ్రవరి8: తెలంగాణ ఎదుగుతుంటే.. ప్రధాని నరేంద్ర మోదీ ఓర్వలేకపోతున్నారని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణపై ఉన్న కక్ష ఏపాటిదో ఆయన ప్రసంగంలోనే అర్థం అయ్యిందన్నారు. ఏడేళ్లుగా తెలంగాణకు ఏమీచేయక పోగా..విభజన హామలు అమలు చేకపోగా.. అసలు విభజననే తప్పుపట్టడం ఆయన దిగజారుడు తనానికి అద్దం పట్టిందని మండిపడ్డారు. మంగళవారం నాడు సిద్దిపేటజిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి హరీష్ ప్రారంభించారు. తొలుత అక్కన్నపేట మండలం పోతారంలో దళితబంధు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే సందర్భంగా పార్లమెంట్‌లో తెలంగాణపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై

- మిగతా 5లో

## ప్రజానాడి



## హైదరాబాద్‌కు అరుదైన అవకాశం

నగరంలో బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఏర్పాటు

హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్,ఫిబ్రవరి8: తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌కు అరుదైన అవకాశం దక్కింది. ప్రఖ్యాత జర్మన్ మల్టీ నేషనల్ కంపెనీ బాష్ హైదరాబాద్ నగరంలో బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్, ఆర్ అండ్ డి ఏర్పాటు చేయడానికి ఎంపిక చేసుకుంది.

- మిగతా 2లో



## ఆదిలాబాద్‌లో పత్తి పరిశోధనా కేంద్రం

తెలంగాణ వ్యవసాయరంగం పురోగమించేలా చర్యలు

పంటకాలనీల ఏర్పాటుకు సత్వర నిర్ణయాలు

అధికారులతో సమీక్షలో వెల్లడించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి8: ఆదిలాబాద్‌లో తెలంగాణ పత్తి పరిశోధనా కేంద్రం వెంటనే ఏర్పాటుకు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. అలాగే మౌలిక వసతుల కల్పనకు ,పరిశోధనకు సహకారం అందించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ముఖ్యమంత్రి

- మిగతా 2లో

## సరైన పద్ధతిలో తెలంగాణ, ఏపీ

# విభజన జరగలేదు

**మొదటిపేజీ తరువాయి..**

ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా విభజన చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఇప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఎన్నో దఫాలుగా అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ.. కేంద్రం దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయి.. ఇక, ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చే విషయమై కేంద్ర ప్రభుత్వం చెప్పేవన్నీ కుంటిసాకులే అంటూ రాజ్యసభలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి ధ్వజమెత్తిన విషయం తెలిసిందే.. సరైన పద్ధతిలో తెలంగాణ, ఏపీ విభజన జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే ఇప్పటికే ఆ రెండు రాష్ట్రాల మధ్య ప్రచ్ఛన్న పరిస్థితులు నెలకొన్నట్లు మోదీ ఆరోపించారు. అటల్‌జీ మూడు రాష్ట్రాలను విభజించారని, కానీ చాలా శాంతిపూర్వకంగా ఆ రాష్ట్రాల విభజన జరిగినట్లు మోదీ చెప్పారు.

## వారసత్వ రాజకీయాలు దేశానికి ముప్పు

- దేశంలో సకల దరిద్రాలకు కాంగ్రెస్సే కారణం
- కాంగ్రెస్ లేకుంటే ఎమర్జెన్సీ వచ్చేదికాదు
- కాంగ్రెస్ లేకుంటే సిక్కుల ఊచకోత జరిగేది కాదు
- కాంగ్రెస్ మైండ్‌సెట్ అర్బన్ నక్సలైట్లను తలపిస్తోంది
- కాంగ్రెస్ విధానాల కారణంగానే పండిట్లు కాశ్మీర్ విడిచారు
- కరోనా సంక్షోభాన్ని దేశం ఐక్యంగా ఎదుర్కొంది
- ప్రపంచదేశాలకు మన వ్యాక్సిన్లు ఆక్సిజన్‌లా పనిచేశాయి
- కరోనా సంక్షోభంలో అన్ని దేశాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింది
- కాంగ్రెస్‌ను రెండోరోజూ ఏకి పారేసిన ప్రధాని మోడీ
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి సమాధానం
- ప్రధాని మోడీ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ వాకౌట్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8: దేశంలో సర్వ అరిష్టాలకు కాంగ్రెస్ కారణమంటూ ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ లేకుంటే ఎమర్జెన్సీ వచ్చి ఉండేది కాదని,సిక్కుల ఊచకోత జరిగేది కాదంటూ విరుచుకుపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ఆ పార్టీ చేస్తోన్న వారసత్వ రాజకీయాలు దేశానికి ఎంతో ప్రమాదకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ లేకుంటే దేశంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలెత్తేవి కావని, సిక్కుల ఊచకోత లాంటి సంఘటనలు జరిగేవి కావని మోడీ ధ్వజమెత్తారు. అంజయ్య లాంటి సొంత పార్టీ నేతలనే అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకుందని మోడీ ధ్వజమెత్తారు. కాగా సోమవారం లోక్‌సభ చర్చలోనే కాంగ్రెస్‌పై ఘాటైన విమర్శలు చేసిన మోడీ మంగళవారం మరోసారి ఆ పార్టీపై విరుచుకుపడ్డారు. 'కాంగ్రెస్ నేతల మైండ్‌సెట్ అర్బన్ నక్సలైట్లను తలపిస్తోందని అన్నారు. వారివల్లే దేశంలో అవినీతి చీడ వ్యాపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ విధానాల కారణంగానే కశ్మీర్ పండిట్లు కశ్మీర్‌ను విడిచి వెళ్లారని ప్రధాని ధ్వజమెత్తారు. కుటుంబపాలన కన్నా ఎక్కువ ఏదీ లేదన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు ప్రధాని మోదీ విమర్శించారు. భారత ప్రజాస్వామ్యానికి



అతి పెద్ద ప్రమాదం డైనాస్టిక్ పార్టీలు అని, ఆ ప్రమాదాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. పార్టీలో ఏదైనా కుటుంబం కీలకమైతే, అప్పుడు ట్యాలెంట్ ఉన్నవాళ్లు బలికావాల్సిందే అని ఆరోపించారు. అర్బన్ నక్సల్స్ తరహాలో కాంగ్రెస్ పార్టీ ఆలోచన మారిందన్నారు. ఇది దేశాం చింతించే విషయమన్నారు. కాంగ్రెస్ ఉంటే దేశానికి ఏమౌతుందో గాంధీకి తెలుసు అని, అందుకే ఆ పార్టీని నిర్వీర్యం చేయాలని గాంధీ భావించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. మహాత్మా గాంధీ ఆశించినట్లు కాంగ్రెస్ పార్టీని రద్దు చేసి ఉంటే.. కుటుంబ పాలన నుంచి ప్రజాస్వామ్యం విముక్తి అయ్యేదన్నారు. జాతీయ తీర్మానాల దిశగా దేశం ముందుకు వెళ్లేదన్నారు. కాగా మోడీ వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ నేతలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. సోమవారం కూడా లోక్‌సభలో మోడీ కాంగ్రెస్‌పై నిప్పులు కక్కిన సంగతి తెలిసిందే. ఓటముల తర్వాత కూడా కాంగ్రెస్‌కు అహంకారం తగ్గలేదని విమర్శించారు. కాంగ్రెస్‌కు తానంటే ప్రాణమని, మోడీ లేకుండా వారు ఒక్క క్షణం కూడా జీవించలేరని విమర్శించారు. కరోనా సమయంలో కాంగ్రెస్ తన హద్దులను దాటి ప్రవర్తించిందని ప్రధాని మోడీ ఆరోపణలు గుప్పిం చారు. కరోనా వైరస్ వ్యాప్తిని చేసింది

వారేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కోవిడ్-19 ఓ మహమ్మారి అని, కరోనా లాంటి సంక్షోభాన్ని గత వందేళ్లలో ఎన్నడూ మానవాళి చూడలేదని ప్రధాని మోదీ అన్నారు. రూపం మారుతున్న ఆ మహమ్మారి ప్రజలను ఇబ్బందిపెట్టిందన్నారు. ఇండియాతో పాటు యావత్ ప్రపంచం కూడా కరోనాపై పోరాటం చేస్తోందన్నారు. కోవిడ్ మొదలైన సమయంలో.. ఇండియా ఏమౌతుందని అందరూ చర్చించారని, ఇండియా వల్ల ప్రపంచంపై ఎటువంటి ప్రభావం ఉ ంటుందో అని కూడా ఆందోళన చెందారని, కానీ 130 కోట్ల మంది భారతీయుల ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పట్ల ప్రపంచదేశాలు హర్షం వ్యక్తం చేసినట్లు ప్రధాని మోదీ తెలిపారు. కోవిడ్ లాక్‌డౌన్ తర్వాత ఐటీ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశాలు పెరిగినట్లు ఆయన చెప్పారు. తొలి లాక్‌డౌన్ సమయంలో సుదీర్ఘ చర్చల తర్వాత చాలా కీలకమైన, ధైర్యమైన నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. లాక్‌డౌన్ నుంచి రైతులకు మినహాయింపు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. అది చాలా కీలకమైన నిర్ణయమన్నారు. దాని ఫలితంగా రికార్డు స్థాయిలో రైతులు పంటను పండించినట్లు మోదీ తెలిపారు. కరోనా మహమ్మారి వేళ యువత దేశం గర్వపడేలా చేశారని, క్రీడారంగంలో యువత రాణించినట్లు ఆయన తెలిపారు. మహమ్మారి ప్రభావం క్రీడలపై పడకుండా చూశారన్నారు. క్రీడాకారులు దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకువచ్చినట్లు చెప్పారు. కరోనాపై పోరాటంలో భారతీయ చికిత్సా విధానానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చినట్లు ప్రధాని మోదీ తెలిపారు. కరోనా వేళ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నుంచి పసుపు ఎగుమతులు పెరిగినట్లు ఆయన చెప్పారు. కరోనా నియంత్రణలో భారతీయ చికిత్సా విధానం బాగా పనిచేసిందన్నారు. ఆ విధానాలు ప్రపంచ దేశాలను ఆకర్షించినట్లు ఆయన చెప్పారు. హోలిస్టిక్ హెల్త్ కేర్ విధానంపై తమ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందన్నారు. ఆధునిక చికిత్సతో పాటు భారతీయ ప్రాచీన చికిత్స విధానాన్ని కూడా కరోనా సమయంలో అవలంబించినట్లు ప్రధాని వెల్లడించారు. ఆయుష్ మంత్రాలయం కూడా బాగా పనిచేసిందన్నారు. కరోనాపై ప్రజెంటేషన్ కోసం ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహిస్తే, కాంగ్రెస్ పార్టీ ఆ సమావేశానికి దుమ్మా కొట్టిందని, అంతేకాదు, ఇతర పార్టీలను వెళ్లకుండా చేసే ప్రయత్నం చేసినట్లు ఆయన ఆరోపించారు. గత రెండేళ్లలో గత కొన్ని పార్టీలు అపరిపక్వత ప్రదర్శించినట్లు ఆయన విమర్శించారు. స్వార్థపూరిత రాజకీయాలను కొన్ని పార్టీలు ప్రదర్శించినట్లు ఆయన వెల్లడించారు. భారతీయ వ్యాక్సిన్లకు వ్యతిరేకంగా కూడా కొందరు ప్రచారం నిర్వహించినట్లు మోదీ ఆరోపించారు. ప్రపంచ దేశాలన్నిటినీ ద్రవ్యోల్బణం ప్రభావితం చేసిందని, యూరో కరెన్సీ అమల్లో ఉన్న దేశాల్లో కూడా ద్రవ్యోల్బణం అధికంగా ఉందని, కేవలం మన దేశంలో మాత్రమే దీనిని అదుపులో ఉంచగలిగామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మితమైన ద్రవ్యోల్బణం, ఘనమైన ఆర్థికాభివృద్ధి ద్రవ్యోల్బణం యావత్తు ప్రపంచాన్ని కుదిపేస్తోందని చెప్పారు. 40 ఏళ్ళ గరిష్ఠస్థాయి ద్రవ్యోల్బణం అమెరికాలో ఉ ందని, 30ఏళ్ళ గరిష్ఠ స్థాయిలో బ్రిటన్‌లో ఉందన్నారు. యూరో కరెన్సీ అమల్లో ఉన్న దేశాల్లో కూడా ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉ ందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తాము 2015-2020 మధ్య కాలంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచేందుకు ప్రయత్నించామన్నారు. ఈ కాలంలో ద్రవ్యోల్బణం రేటు 4 శాతం నుంచి 5 శాతం వరకు ఉండేదన్నారు. కాంగ్రెస్ నేత?త్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో ద్రవ్యోల్బణం రెండంకెల సంఖ్యలో ఉండేదని చెప్పారు. నేడు మితమైన ద్రవ్యోల్బణం, అధిక వృద్ధి రేటు ఉన్న ఏకైక భారీ ఆర్థిక వ్యవస్థ భారత దేశమేనని చెప్పారు. కోవిడ్ వల్ల భారీ సంక్షోభం100 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత విపత్తు కోవిడ్-19 మహమ్మారి రూపంలో వచ్చిందన్నారు. ఇటువంటి విపత్తును వందేళ్ళలో మానవాళి కనీ వినీ ఎరుగదని చెప్పారు. ఈ సంక్షోభం తన రూపాలను మార్చుకుంటూ, ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తోందన్నారు. యావత్తు భారత దేశం, ప్రపంచం దీనితో పోరాడుతోందని చెప్పారు. సమాజంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రజలందరికీ ఈ మహమ్మారి సమయంలో కేంద్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ఈ మహమ్మారి నుంచి బయట పడటం కోసం కొత్త విధానాలతో చర్యలు తీసుకోవచ్చుననే భరోసా కలిగిందన్నారు. 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ సరుకులు ఇవ్వడం ద్వారా ప్రపంచానికి ఓ ఉదాహరణగా మన దేశం నిలిచిందన్నారు. భారత దేశంలోనే తయారైన వ్యాక్సిన్లను ఇస్తూ, కోవిడ్-19 వ్యాక్సినేషన్‌ను అత్యధికంగా చేపట్టిన దేశంగా భారత దేశం నిలిచిందని తెలిపారు. మన దేశంలో తయారైన వ్యాక్సిన్లు కేవలం భారతీయులకు మాత్రమే కాకుండా మన పొరుగు దేశాలకు కూడా అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో లేకుంటే ఈ దేశ ఆడపడుచుల్ని తందూర్‌లో వేసేవాళ్లు కాదని మోదీ విమర్శించారు. ప్రధాని మోదీ విరుచుకుపడ్డ తీరును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై సమాధానం ఇవ్వకుండా.. కాంగ్రెస్ పార్టీని నిందించడమే పనిగా ప్రధాని మాట్లాడుతున్నారని విపక్షనేత ఖర్గే ఆరోపించారు.

## విమర్శలు కాదు.. ప్రశ్నలకు జవాబులేవీ

**మొదటిపేజీ తరువాయి..**

వీటికి ప్రతిరూపమే ప్రధాని మోదీ ప్రసంగమని రాహుల్ విరుచుకుపడ్డారు. తాము అడిగిన ప్రశ్నలకు మోదీ అసలు జవాబే ఇవ్వలేదని విమర్శించారు. చైనా, పాక్ సంబంధాలు, భారత్‌లోనే రెండు దేశాలు, రాజ్యాంగం గురించి ఈ మూడు అంశాలను తాను లోక్‌సభలో లేవనెత్తానని ఆయన వివరించారు. 'లోక్ సభ వేదికగా ప్రధాని తాము అడిగిన ప్రశ్నలకు జవాబులేవీ ఇవ్వకుండా దాటవేశారని మండిపడ్డారు. పాక్, చైనా విషయాన్ని మేము చాలా సీరియస్‌గా లేవనెత్తాం. అలా మాట్లాడాల్సిన ఆవశ్యకత కూడా ఉంది. మా కుటుంబమే దేశానికి సేవ చేసింది. మాకు ఇతరుల సర్టిఫికేట్ అవసరమే లేదు' అని రాహుల్ తేల్చి చెప్పారు. కోవిడ్ విషయంలో తమను అనవసరంగా ఆడిపోసుకుంటున్నారని, అప్పట్లోనే తాము కోవిడ్ కేసుల విషయంలో ప్రభుత్వాన్ని హెచ్చరించామని, తమ మాటలను, హెచ్చరికలను పెడచెవిన పెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చైనా, పాక్ దగ్గరైన విషయంలో కూడా తాను హెచ్చరిస్తున్నానని, ఈ రెండు దేశాలు దగ్గరైతే, భారత్‌కు ప్రమాదమేనని రాహుల్ మరోసారి హెచ్చరించారు. మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానంతో భారత్ చిక్కుల్లో పడే ప్రమాదముందని, మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ నీతి కాలం చెల్లినదని రాహుల్ విరుచుకుపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోదీ ఉభయ సభల్లోనూ ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ విధి విధానాలపై విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షాల వల్లే కరోనా మరింత పెరిగిపోయిందని తీవ్ర విమర్శలు చేశారు.

## సామాన్యుడిపై మరింత భారం

**మళ్లీ పెరిగిన సిమెంట్ ధరలు**

**బస్తాపై రూ. 20 నుంచి రూ.50 వరకు ధర పెంపు**



సామాన్యులకు సొంతింటి కల మరింత ప్రియం కానుంది. తాజాగా ఏపీ, తెలంగాణలో మరోసారి సిమెంట్ ధరలు పెరిగాయి. ఈనెల 1 నుంచి సిమెంట్ బస్తాపై రూ. 20 నుంచి రూ. 50 వరకు ధర పెంచినట్లు సిమెంట్ కంపెనీలు వెల్లడించాయి. ప్రస్తుతం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 50 కిలోల బస్తా ధర బ్రాండ్ ఆధారంగా రూ.310 నుంచి రూ.400 వరకు పలుకుతోంది. సిమెంట్ ధరలు భారీగా పెరుగుతున్న కారణంగా ఇల్లు కట్టుకోవాలంటే పలువురు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది నవంబర్ వరకు సిమెంట్‌కు డిమాండ్ తక్కువగా ఉండటంతో కంపెనీలు రేట్లను రూ.50 నుంచి రూ.70 వరకు తగ్గించాయి. ఈ ఏడాది జనవరి నుంచి డిమాండ్ పెరగడంతో పాటు ముడి పదార్థాల రేట్లు పెరగడంతో సిమెంట్ ధరలను పెంచినట్లు కంపెనీలు చెబుతున్నాయి. ఇప్పటికే ఇంటి నిర్మాణానికి కీలకమైన ఐరన్ ధరలు భారీగా పెరిగాయి. ఇప్పుడు సిమెంట్ ధరలు కూడా పెరగడంతో ఇంటి నిర్మాణం వ్యయం పెరిగిపోతుంది. దీంతో నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది.

## ఆదిలాబాద్‌లో పత్తి పరిశోధనా కేంద్రం

**మొదటిపేజీ తరువాయి..**

కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న రైతు ప్రయోజన కార్యక్రమాలతో అత్యధిక లాభసాటి ఉపాధి రంగంగా వ్యవసాయం పురోగమిస్తుందని పేర్కొన్నారు. ఆ దిశగా తెలంగాణ ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. పంటల వైవిధ్యీకరణతో పాటు వ్యవసాయ పరిశోధనా కేంద్రాలలో పరిశోధనలు జరుగుతు న్నాయని అన్నారు. అంటూ అంతర్జాతీయంగా తెలంగాణ పత్తికి డిమాండ్ అధికంగా వుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ అనుకూల విధానాలు, వ్యవసాయ ప్రగతి, రైతులకు మరింత చేరువ కావడం, ప్రభుత్వ విధానాలు వారికి చేరవేయడం వంటి అంశాలపై వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్, సహకార శాఖలు, వర్శిటీలు, అనుబంధ శాఖల అధికారులతో మంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే నాణ్యమైన, అధిక దిగుబడులు ఇచ్చే తెలంగాణ కంది పంట అభివృద్ధికై తాండూరులో కంది విత్తన పరిశోధనా కేంద్రం ప్రత్యేకంగా అభివృద్ధి పరచాలని నిర్ణయించినట్టు తెలిపారు. వ్యవసాయంలో తెలంగాణకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గుర్తించి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని అధికారులకు సూచించారు. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా గతంలో కేసీఆర్ చెప్పినట్లుగా పంట కాలనీల అభివృద్ధికి ప్రత్యేకంగా అరటి, మిరప, విత్తన పత్తి, కంది, మామిడి, ఆలుగడ్డ మరియు ఇతర కూరగాయల సాగుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని అన్నారు. హైదరాబాద్ చుట్టూనే కాకుండా రాష్ట్రంలోని ఇతర పట్టణాలు, కార్పోరేషన్ల పరిధిలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో శాస్త్రీయ పద్దతులలో నాణ్యతను పరిశీలించడానికి ఒక కమిటీ ఏర్పాటుకు నిర్ణయించినట్టు మంత్రి తెలిపారు. ఖమ్మంలో ఉన్న అశ్వారావుపేట ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీకి అదనంగా ఖమ్మం జిల్లా వేంసూరులో మరో ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం స్థల సేకరణకు ఆదేశాలు జారీ చేశామన్నారు. బీచుపల్లి ఫ్యాక్టరీని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీగా మార్చేందుకు అయిల్ ఫెడ్ కు ఆదేశాలు జారీ చేశామన్నారు. సిద్దిపేటలో 60 ఎకరాలలో, మహబూబాబాద్ లో 84 ఎకరాలలో ఆయిల్ ఫెడ్ సంస్థ ద్వారా మరో రెండు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు నిర్ణయించినట్టు మంత్రి తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో ఈ నాలుగు ఫ్యాక్టరీలు అందుబాటులోకి తెచ్చేందుకు నిర్ణయించామన్నారు. ఈ సమావేశంలో రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి , వ్యవసాయ కార్యదర్శి ఉన్నతాధికారులు లక్ష్మీభాయి, యాదిరెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు అరుదైన అవకాశం

**మొదటిపేజీ తరువాయి..**

ఈ విషయాన్ని పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు మంగళవారం ట్విట్టర్‌లో స్వయంగా తెలియజేశారు. తాజా ప్రతిపాదనతో దాదాపు 3000 మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. జర్మన్ ఎమ్ఎన్‌సీ కంపెనీ అయిన మొబిలిటీ, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ అండ్ హోమ్ అప్లియాన్సెస్‌లో ప్రపంచ అగ్రగామిగా పేరుగాంచింది. ఈ అంతర్జాతీయ సంస్థ బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ అండ్ ఆర్, డీని హైదరాబాద్‌ను స్ట్రాటజిక్ లొకేషన్ గా ఎంచుకుంది. తాజా నిర్ణయంతో త్వరలో హైదరాబాద్ లో బోష్ సెంటర్ ప్రారంభం కానుంది. ఈ సంస్థ ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు.

## మేడారం జాతరకు రండి

**మొదటిపేజీ తరువాయి..**

శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన,మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే ఆత్రం సక్కు తదితరులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టినా, ఎండోమెంట్స్ కమిషనర్ అనిల్ కుమార్, మేడారం దేవాలయ ఈవో రాజేందర్, జాతర ధర్మకర్తల మండలి చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, బడే నాగజ్యోతి, దుర్గం రమణయ్య తదితరులు ఉన్నారు.

## రామానుజాచార్యుని సందేశం

# స్ఫూర్తిదాయకం

**మొదటిపేజీ తరువాయి..**

ధర్మం ఒడిదుడుకులకు లోనయినప్పటికీ ముందుకు సాగుతూనే ఉంటుంది. సనాతన ధర్మం యాత్ర ఆగిపోదు.. ప్రపంచమంతా విస్తరిస్తుంది.సనాతన ధర్మ పరిరక్షణలో ముందుకు సాగుతున్న చిన్నజీయర్ స్వామికి నా అభినందనలు. నేను జన్మతా వైష్ణవుడిని. ఇంతమంది ఆచార్యులు, సాధు సంతవులు ముందు విశిష్టాద్వైతం గురించి మాట్లడలేను. రామానుజాచార్యుడు గురువు ఆదేశాలను దిక్కరించి ఆయన బోధించిన అష్టాక్షరి మంత్రాన్ని ప్రజలందరికి వినిపించారు. ఆలయం శిఖరంపైకి ఎక్కి అష్టాక్షరి మంత్రాన్ని సాధారణ ప్రజలకు వినిపించారని గుర్తు చేశారు. రామానుజాచార్యుడు మధ్యే మార్గం విశిష్టాద్వైతాన్ని సూచిస్తూ.. దేశంలో ఐక్యతను సాధించేందుకు కృషిచేశారు. అందరికీ మోక్షం పొందే హక్కు ఉందని రామానుజాచార్యుడి బోధనలు చేశారు. రామానుజాచార్యుడు రాసిన శ్రీ భాష్యం, వేదాంత సంగ్రహం సహాతొమ్మిది గ్రంథాలు అత్యంత ఆదరణ



పొందాయి. ఈ గ్రంథాలు దేశంలోని చాలా గ్రంథాలయాలల్లో ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయి. సర్వస్వం భగవంతునికి సమర్పించిన వారికే మోక్షం పొందే హక్కు ఉంటుందని రామానుజాచార్యుడు బోధించారు. వినమ్రత, సంస్కరణకోసం చేసే విప్లవం ఇవి రెండు కలిస్తేనే ఉద్ధరణ ప్రక్రియ ఆవిష్కారమవుతుంది. దేవాలయాలు, గృహాల్లో పూజ చేయడానికి రామానుజాచార్యుడు విది విధానాలను నిర్దేశన చేశారు' అని అమిత్ షా పేర్కొన్నారు. సాయంత్రం హైఉదరాబాద్ వచ్చినకేంద్ర హోంశాఖ మంత్రి ముచ్చింతల్‌లోని సమతామూర్తి రామానుజాచార్యుల విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామానుజాచార్యుని సందేశం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. సనాతన ధర్మం అన్నింటికీ మూలమని, సమతామూర్తి విగ్రహం ఏకతా సందేశాన్ని అందిస్తోందన్నారు. మంగళవారం రామానుజాచార్య సహస్రాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. తిరునామం, పంచెకట్టుతో వచ్చిన అమిత్ షా.. ముచ్చింతల్‌లోని దివ్య క్షేత్రాలను దర్శించుకున్నారు. కేంద్రం విశిష్టతను చినజీయర్ స్వామి హోంమంత్రికి వివరించారు. అనంతరం శ్రీరామానుజుడి విగ్రహాన్ని దర్శించుకున్నారు. సమతామూర్తి విగ్రహాన్ని దర్శించుకున్న తర్వాత దాదాపు రెండున్నర గంటల పాటు సహస్రాబ్ది వేడుకల్లో అమిత్ షా పాలుపంచుకున్నారు. అనంతరం యాగశాలలో జరిగే పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్న అమిత్ షాకు అక్కడి నుంచి రోడ్డు మార్గాన ముచ్చింతల్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, బీజేపి సీనియర్ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... "2003లోనే చినజీయర్ స్వామితో పరిచయం ఏర్పడింది. గుజరాత్ భూకంప బాధితులకు సాయం చేశారు. ఆయన మర్యాద చూస్తే మనసు ఉప్పొంగింది. చిన్న వాళ్లనైనా ఎంతో గౌరవిస్తారు. కులం, మతం, జాతి భేదం లేకుండా అందరూ సమతామూర్తిని దర్శించుకోవాలి. జీవితంలో ఒక్కసారైనా ఆయన దర్శనం చేసుకోవాలి. రామానుజాచార్యులు వెయ్యేళ్ల క్రితమే సమతా సూత్రం బోధించారు. రామానుజుడి బోధనలు దేశం నలుమూలలకు ప్రసరించాయి. శంకరాచార్యులు కూడా సనాతన ధర్మాన్ని కాపాడారు. దేశంలో ప్రసిద్ధ క్షేత్రంగా సమతా కేంద్రం ఖ్యాతి గడిస్తుంది. ముచ్చింతల్ రావడం అదృష్టంగా భావిస్తున్నా. చినజీయర్ స్వామి ఓ గ్రామాన్ని పునర్నిర్మించారు. హిందుత్వం జీవనది లాంటిది. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆ ప్రవాహం ఆగదు. రామానుజాచార్యులు 120 ఏళ్లు జీవించారు. మనిషి 60 ఏళ్లు జీవిస్తే సంపూర్ణంగా భావించే రోజుల్లో 120 ఏళ్లు జీవించారు. ఆయన రాసిన 9 గ్రంథాలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయి. అన్ని జీవులకు మోక్షం అవసరమని ఆయన చెప్పారు. వేదాల్లో చెప్పినట్టే రామానుజాచార్యులు జీవించి చూపారు" అని అమిత్ షా అన్నారు.

## దళితుల జీవితాల్లో వెలుగులు

**దళితబంధుతో మారనున్న ఆర్థికస్థితి: మంత్రి**

కరీంనగర్,ఫిబ్రవరి8: దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే సీఎం కేసీఆర్ దళితబంధు పథకం ప్రవేశ పెట్టారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పేద దళితులను ఆర్థికంగా పైకి తసీఉకుని వచ్చే క్రమంలో వారికి స్వయం ఉపాధి పథకాలను అందచేస్తున్నారని అన్నారు.మంగళవారం కరీంనగర్‌లోని 25వ డివిజన్ అరుంధతి నగర్లోరూ. 10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నగర మేయర్ సునీల్ రావుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. లబ్దిదారులకు సొంత స్థలం ఉ ంటే ప్రభుత్వ నిధులతో ఇల్లు కట్టించే పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రతి నిరుపేద కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందిస్తామని వెల్లడించారు. అరుంధతి నగర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం అద్భుతంగా చేపడుతామని 10 లక్షల రూపాయలు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల సరిత, కంసాల శ్రీనివాస్, నేతికుంట యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామంలో అధిక ధరలకు యూరియా విక్రయించడాన్ని నిలదీసినందుకు అనుచితంగా మాట్లాడిన దుకాణం యజమాని వైఖరికి నిరసనగా ఒంటి మీద పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన యువరైతు గడ్డం మల్లేష్

### తహశీల్దార్‌కు, పలువురు సిబ్బందికి

## వీడ్కోలు, సన్మానం

**చిగురుమామిడి ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** తహశీల్దార్ కార్యాలయంలో బదిలీ పై వెళ్లిన నాయబ్ తహశీల్దార్ కోట చంద్రశేఖర్, ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వినయ్, ఎమ్.పి.యస్. సాయి, మరియు అటెండర్లు బుచ్చయ్య, శ్రీనివాస్, దివ్యశ్రీ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్టుగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఉద్యోగి అయినా బదిలీ తప్పదని ప్రజలతో మన్ననలు పొందిన అప్పుడే ఇలాంటి వీడ్కోలు గుర్తింపు సమావేశాలు ఏర్పాటు



చేస్తారని తెలిపారు. ఒకేసారి ఏడుగురు ఉద్యోగులు బదిలీ కావడం జరిగిందన్నారు. అనంతరం హారెవెన్యూ సిబ్బంది శాలువా మెమొంటో తో ఘన సన్మానించిన ప్రతివారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ముబిన్ అహ్మద్ నాయబ్ తహశీల్దార్ రవి కుమార్, సైదాపూర్ డిప్యూటీ తాసిల్దార్ మల్లేశం సీనియర్ అసిస్టెంట్ రాజు, ఆర్ఐ శివ రామకృష్ణ, శైలజ, ఆపరేటర్లు శ్వేత, భగత్, విఆర్వో లు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రధాన ఆసుపత్రిలో లంచం తీసుకుంటూ

## ఏసీబీకి పట్టుబడ్డ సీనియర్ అసిస్టెంట్

**కరీంనగర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో 12 వేల రూపాయల లంచం తీసుకుంటూ సీనియర్ అసిస్టెంట్ సురేందర్ ఏసీబీ పోలీసులకు పట్టుబడ్డాడు. కింది స్థాయి ఉద్యోగి రమేష్ మెడికల్ బిల్ చేసేందుకు డబ్బు డిమాండ్ చేయడంతో బాధితుడు రమేష్ అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఆసుపత్రిలో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా కరీంనగర్ ఏసీబీ అధికారులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## జనగామకు మెడికల్ కళాశాల హామీని నిలబెట్టుకోవాలి

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** కేసీఆర్ జనగామ జిల్లాకు ఇచ్చిన మెడికల్ కళాశాల హామీని నిలబెట్టుకోవాలని బీ.జె.వై.యం జనగామ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. మంగళవారం జనగామ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో



విలేకరుల సమావేశంలో మెడికల్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే కేసిఆర్ జనగామ పర్యటనలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కోట వినోద్, పట్టణ అధ్యక్షుడు ఆకుల క్రాంతి, జిల్లా కార్యదర్శి నరేష్, రంజీత్, అసెంబ్లీ కన్వీనర్ నవిన్, మధు తదితరులు పాల్గొన్నారు.



చిగురుమామిడి నవాబుపేట రెడ్డి సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కాంతాల మహిపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసి, సన్మానించిన హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

## మహిళ సాధికారతే సెర్ఫ్ లక్ష్యం

### - ఏ.పి.ఎం. నరహరి

**కథలాపూర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** మహిళ సాధికారతే సెర్ఫ్ లక్ష్యమని ఎపిఎం నరహరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సెర్ఫ్ ఆధ్వర్యంలో అరుణోదయ మండల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్వయంసహాయక సంఘాలు, గ్రామా సంఘాలు సమావేశాలు ప్రతి నెల నిర్వహించుకొని ఇంకా సంఘటితంగా సంఘాలు బలోపేతం కావాలని సూచించారు. 2021-2022 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ టార్గెట్ 25.23 కోట్లకు గాను 26.07 కోట్ల రూపాయలను 523 సంఘాలకు మంజూరు చేసి 103.31% ప్రగతి సాధించిందన్నారు. ఇచ్చిన రుణాల రికవరీ కూడా 99. 99% ఉందన్నారు. అలాగే కిరాణం, లేడీస్ ఎంపోరియం, గొర్రెలు, మేకల యూనిట్లు, ఆహార శుద్ధి పరిశ్రమలు వివిధ కుల



వృత్తులు మొదలగు యూనిట్లు స్థాపించి మహిళలు సమర్ధవంతగా రాణిస్తున్నారని ఇచ్చిన రుణాలను మహిళలు వివిధ ఆదాయాభివృధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరారు. మరింత సాంకేతిక అభివృద్ధికై లైవ్ మీటింగ్స్, ఆన్లైన్ బుక్ కీపింగ్ నిర్వహించాలని అర్హులైన మహిళలందరూ ఈ శ్రామ్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నరహరి, సీసీ లు అంజయ్య, రమేష్, విజయనిర్మల, అశోక్, అకౌంటెంట్ శాంత, ఆపరేటర్ - కార్తీక్, 18 గ్రామలలోని 33 మంది గ్రామా సంఘ అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

### పార్లమెంట్‌లో ప్రధాని మోడీ వ్యాఖ్యలపై

# రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్ రావు కౌంటర్

### సహపంక్తి భోజనంలో మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే ఒడితెల సతీశ్

**హుస్నాబాద్ 08 ఫిబ్రవరి (ప్రజామంటలు):** తెలంగాణ విభజన పట్ల అక్కసు వెళ్లగక్కిన ప్రధాని మోడీపై రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని పోతారం జే గ్రామంలో దళితబంధు అవగాహన కార్యక్రమంలో హాజరై దళిత బంధు లబ్దిదారులతో ఎమ్మెల్యే ఒడితెల సతీశ్ తో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ మేరకు దళితబంధు లబ్ధిదారులకు బ్యాంకు పాసు పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ సమావేశంలో మంత్రి మాట్లాడారు.

రాజ్యసభలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాటలు తెలంగాణ ప్రజల మనస్సును గాయపర్చాయని, రాష్ట్ర ఏర్పాటు పై మోడీకి వ్యతిరేకత ఉందో.. అక్కసు ఉందో.. అర్థమవుతుందోనని.., తెలంగాణ వచ్చిందని మనం సంతోషపడితే.. ప్రధాని నరేంద్రమోదీ దుఃఖ పడుతున్నారు. ఇవాళ పార్లమెంట్ లో తెలంగాణ విషయంలో అక్కసు వెళ్లగక్కి కడుపులో ద్వేషాన్ని చిమ్ముతున్నారు.

రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్ర, తెలంగాణ విభజన సరిగ్గా జరగలేదని, సుఖప్రసవం జరగలేదని అనడం సరికాదు. విడిపోయి ఇప్పుడిప్పుడే తెలంగాణ బాగుపడుతున్నదని అన్నీ రంగాల్లో దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఉంది. గుజరాత్ రాష్ట్రం దాటి తెలంగాణ ఆదర్శంగా ఉండటం ప్రధాని నరేంద్ర మోడీకి నచ్చడం లేదు. అభివృద్ధిలో మీ సొంత రాష్ట్రం గుజరాత్ దాటుతున్నదని నరేంద్ర మోడీకి అక్కసు ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్ర విభజన జరిగిందని అనడంలో ఆంతర్యమేంటి? సమాఖ్య స్ఫూర్తికి ఏదీ విరుద్ధమని ప్రధాని మోడీని ప్రశ్నిస్తూ.. 1999లో కాకినాడ తీర్మాణం చేశారని, ఒక్క ఓటు రెండు రాష్ట్రాలని బీజేపీ అధికారంలోకి వచ్చి తెలంగాణకు మోసం చేశారు. గెలిచి అధికారంలోకి వచ్చి ఆనాడు తెలంగాణ ఇవ్వకుండా దగా చేసింది బీజేపీ కాదా అంటూ ప్రధాని మోడీ సూటిగా ప్రశ్నించారు.

ఆనాడు మాట ఇచ్చి ఎందుకు తప్పారో.. సమాధానం చెప్పాలని, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా అనే మోడీ మాటకు.. ప్రధాన మంత్రిగా ఉండి.. తెలంగాణ ముఖ్యమంత్రిగా కొద్ది గంటల్లో ప్రమాణస్వీకారం చేయక ముందే.. రాత్రికి రాత్రి మా తెలంగాణ భద్రాచలం ప్రాంతంలోని ఏడు మండలాలను ఆంధ్రకు అప్పగించావని, 10 పైసలకే కరెంటు వచ్చే మా లోయర్, సీలేరు పవర్ ప్లాంట్ ప్రాజెక్టును తీసుకుని వెళ్లి తెలంగాణ ఏర్పడ్డ కొద్ది గంటల్లోనే ఆంధ్రాలో కలిపారని, అప్పుడు ఎవర్ని అడిగి కలిపారని ప్రశ్నించి.. అలా అప్పగించడం ఏ సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని మోడీని సూటిగా ప్రశ్నించారు.

మమ్మల్ని అడగకుండానే, కనీస మాటైనా చెప్పకుండా రాత్రికి రాత్రే 7 మండలాలు, లోయర్, సీలేరు పవర్ ప్లాంట్ ప్రాజెక్టును ఆంధ్రాకు అప్పగించి సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడిచింది.. మీరేనని, మీకు మాట్లాడే హక్కు లేదని ప్రధాని నరేంద్ర మోడీ పై మండిపడ్డారు.

తెలంగాణ ఏర్పడితే మీకొచ్చిన ఇబ్బంది ఏమిటనీ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నామని, కానీ నరేంద్ర మోడీకి మింగుడు పడక పెప్పర్ స్ప్రే లపై తెలంగాణ ఏర్పడిందని అవహేళన చేయడం సరికాదు. తెలంగాణ కోసం ఇన్ని ప్రాణాలు పోవడానికి కారణం మీరే.

కాకినాడ తీర్మాణం ప్రకారం తెలంగాణ వస్తే..



యువకులు బలిదానాలు చేసుకునే వాళ్ళుకాదు. విద్యార్థులు అమరులు అయ్యేవాళ్ళు కాదు. కాంగ్రెస్ పార్టీ ఆనాడు టీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ లో పెట్టిందని, 2004లోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే.. మా యువకులు చనిపోయేవారు కాదు. ఇచ్చిన మాటపై 2004లో తెలంగాణ ఇస్తే మా శ్రీకాంత్ చారి అమరుడయ్యే వాడా..? ఇవాళ మా యువకులు, విద్యార్థుల బలిదానాలకు కారణం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలేనని.. తెలంగాణ ఆలస్యం కావడం, ఇచ్చిన తెలంగాణ వాపస్ పోవడంతో మా యువకులు చనిపోయారు. 2009 డిసెంబర్ 9 న ప్రకటించిన తెలంగాణను వాపస్ తీసుకోకపోతే.. వందల, వేల మంది ప్రాణాలు పోవడానికి కారణం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలనీ.. చేసింది చాలక..మాటకోసారి అవకాశం చిక్కితే.. తెలంగాణ ప్రజలను అవమానకర రీతిలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడటం.. ఇది చాలా దురదృష్టకరం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ బీజేపీ నాయకులు ఇంకా ఏం మొఖం పెట్టుకుని..ఇంకా నీతులు మాట్లాడం ఎందుకనీ సూటిగా ప్రశ్నించారు.

పార్లమెంట్ లో రాష్ట్ర విభజన చట్టంలో చెప్పింది అమలు చేయకుండా తెలంగాణకు అన్యాయం చేస్తున్నది., మీరని విభజన చట్టంలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ పెడతామని.. ఆ ఫ్యాక్టరీతో వేలమంది యువతకు ఉద్యోగాలు వచ్చేవని., గిరిజన యూనివర్సిటీ ఇస్తామని ఇవ్వలేదు. వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన 900 కోట్ల రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదో.. ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి.

తెలంగాణకు చేసేది అన్యాయం. చెప్పేది మాత్రం శ్రీరంగ నీతులు. తెలంగాణ పై ఎందుకంత వివక్ష. ఎందుకంత కక్ష. ఎందుకు తెలంగాణ పై విషం చిమ్ముతున్నారని ప్రశ్నించారు. దేశమంతా 40 కోట్ల మంది దళిత, గిరిజనులు ఉంటే.. కేవలం 12, 800 కోట్లు మాత్రమే దళిత బడ్జెట్ పెట్టడం సరికాదని, కానీ తెలంగాణలో



ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు కోసం 15 వేల కోట్ల రూపాయలు పెట్టినట్లు, దేశానికి ఎంత పెట్టారో.. అంతకంటే ఎక్కువే తెలంగాణ దళితులకు దళితబంధు కోసం అంత బడ్జెట్ పెట్టినట్లు ధీమాగా చెప్పారు. ఈ విషయంలో దళితులపై ఎవరికి ప్రేమ ఎంత ఉందో.. చెప్పాలని, రైతులపై ప్రేమ ఎవరికి ఉందో ఆలోచన చేయాలని కోరారు. హుస్నాబాద్ దళితులు గెలిచి నిలవాలి. బాగుపడాలి. మంచిగ బతకాలి. ఆదర్శంగా ఉండాలని మంత్రి హరీశ్ రావు ఆకాంక్షించారు. దళితబంధు కార్యక్రమం మొదటగా పోతారం జె గ్రామంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. గ్రామ దళిత సోదర సోదరీ మణులకు, గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు. దళితబంధు దేశానికే ఆదర్శం. ఒక్కసారి ఆలోచన చేయాలని సీఎం కేసీఆర్ ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా ఇవాళ దేశానికే దిక్సూచిగా తెలంగాణ నిలిచింది. 2014లో తెలంగాణ రాకపోతే ఇవాళ ఈ పరిస్థితి ఉండేది కాదని, గతంలో 200 ఫించన్ ఇవాళ 2 వేల రూపాయలు, తెలంగాణ రాకముందు వచ్చిరాని కరెంటుతో గోస పడ్డం. దొంగరాత్రి కరెంటుతో బాయికాడ సంసారం చేసే పరిస్థితి ఉండేది. గంటగంటకు పోయే కరెంటు, కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్ఫార్మర్స్ తో తెలంగాణ రైతు బతుకు ఆగమైన రోజులు ఉండేవని, కానీ ఇవాళ తెలంగాణ వచ్చింది కాబట్టే.. నీ బాయికాడ, నీ బోరుకాడ, నీ ఇంటికాడ తెలంగాణ వచ్చింది కనుకనే 24 గంటల కరెంటు వస్తుంది. తెలంగాణ రాకముందు బ్యాంకు మెట్ల దగ్గర పడిగాపులు గాసిన అప్పు పుట్టేది కాదని, యాసంగి 5 వేలు, వానాకాలం 5 వేలు యేడాదికి ఎకరానికి 10వేలు పెట్టుబడి సాయం వచ్చిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలును వివరించారు.

## జనగామ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కోసం లక్ష సంతకాల సేకరణ

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** ఈనెల 11వ తేదీన జనగామకి సిఎం కేసీఆర్ రాక సందర్భంగా జనగామ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు జెఏసి ఆధ్వర్యంలో లక్ష సంతకాలు సేకరణ కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన జనగామ చౌరస్తాలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిని హరీష్ పాల్గొని మొదటి సంతకం చేసి లక్ష సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.... జనగామ ప్రభుత్వ మెడికల్ కాలేజి ఏర్పాటు ముఖ్యమంత్రి హామీ, ఆ హామీ వల్లనే ముత్తిరెడ్డి గెలిచారని, ఈనెల 11వ తేదీకి ముందే ప్రకటన చేయాలని, నిన్న మంత్రి దయాకర్ రావు మాట్లాడిన వాక్యాలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. కొంత మంది స్వార్థపరులు ప్రభుత్వం మెడికల్ కాలేజికి బదులుగా ప్రైవేటు మెడికల్ కాలేజీ కోసం ప్రయత్నం చేస్తున్నారని, ఇదే జరిగితే పోరాటం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. దళిత రత్న డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ దయాకర్ రావు మాటలు అర్ధరహితం అన్నారు. బిఎస్పి నిర్మాల రత్నం, జెరిపోతుల కుమార్ మాట్లాడుతూ లక్ష సంతకాలు, లక్ష గొంతుకల కలయికలో సమానమని ఈ ప్రవాహం కొట్టుకపోతారని హెచ్చరించారు. టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు వచ్చినా సిఎం కి తగిన



బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ప్రజా కళాకారులు జి. కృష్ణ మాట్లాడుతూ.... స్థానిక ప్రజా ప్రతినిధి ఉంటే ఇన్ని సమస్యలు వచ్చేవి కాదన్నారు. జనసేన పార్టీ ఆంజనేయులు మాట్లాడుతూ అవసరమైతే జనసేన రాష్ట్ర కమిటీ కూడా జనగామ ప్రభుత్వ మెడికల్ కాలేజి కోసం కొట్లాడుతుందని అన్నారు. ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు ధర్మభిక్షం మాట్లాడుతూ దయాకర్ రావు, ముత్తిరెడ్డి జనగామ అభివృద్ధి కోసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్ ఎస్ యు.ఐ రాష్ట్ర ఉపద్యక్షురాలు చందన మాట్లాడుతూ.... జనగామ ఉద్యమాలు కెసిఆర్‌కి తెలిసి కూడా జనగామ ప్రజలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, పూర్తి స్థాయిలో మెడికల్ కాలేజి సాధనకు పోరాడుతామని అన్నారు. ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు అభి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులతో పెట్టుకున్నోడు ఇప్పటివరకు గెలవలేదని, మెడికల్ కాలేజి ఇవ్వకుంటే టిఆర్ఎస్ పతనమేనని అన్నారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నర్ర నవీన్ మాట్లాడుతూ.... దయాకర్ రావు క్షమాపణ చెప్పాలని, ముత్తిరెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు పెట్లోజు సోమేశ్వర చారి, తుంగ కౌశిక్, సుభాష్, కమలాకర్, గుగ్గిళ్ల శంకర్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సత్తా చాటుదాం.. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం...

**చిగురుమామిడి ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులు నరకయాతన అనుభవిస్తున్నారని, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరిని అవలంభిస్తోందని టిఆర్ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల సత్తా చూపుతామని, కెసిఆర్ ప్రభుత్వానికి నిరుద్యోగుల సంఘటితశక్తి ఏమిటో చూపించి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్ హెచ్చరించారు. చిగురుమామిడి మండల బీజేవైఎం అధ్యక్షుడు శ్రీమూర్తి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్కుమార్ మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వం ఎనిమిదేళ్ల ఏళ్ల పాలనలో నిరుద్యోగులను మోసపూరిత హామీలతో వాగ్దానాలతో నట్టేట ముంచిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులు నేడు ఆత్మహత్యలు చేసుకునే దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ వాళ్లను పర్మినెంట్ చేస్తానని మాయమాటలు చెప్పిన కేసీఆర్, నేడు అందుకు భిన్నంగా ఉద్యోగాలు పీకేస్తున్న వైనాన్ని తెలంగాణ సమాజం గ్రహించాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు లేక, రెగ్యులర్ ఉద్యోగాలు లేక నిరుద్యోగులు కెసిఆర్ ప్రభుత్వ పాలనలో నరకయాతన అనుభవిస్తున్నారని, నిరుద్యోగులు జీవించ లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రస్తుతం వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించే ప్రక్రియ ప్రారంభించిన టిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ ఉద్యోగ కల్పన పేరుతో కొత్త నాటకానికి శ్రీకారం చుట్టడం విడ్డూరంగా ఉందన్నారు. మాయమాటలతో మోసపూరిత హామీలతో నిరుద్యోగులను మోసం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారు తప్ప నిరుద్యోగులకు ఓరుగబెట్టింది ఏమీ లేదని దుయ్యబట్టారు. టిఆర్ఎస్ పార్టీ తన ఎన్నికల మేని ఫెస్టోలో నిరుద్యోగ యువతకు 3016 నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదు కుంటామని చెప్పిన హామీ అమలు చేయలేక పోయారని, 3 సంవత్స రాలు గడుస్తున్నా నేటికీ హామీని అమలు చేయకపోవడం కెసిఆర్ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. నిరుద్యోగుల పట్ల కేసీఆర్ వైఖరిలో మార్పు చేసుకోకపోతే నిరుద్యోగ యువత సంఘటిత శక్తి ప్రభుత్వా నికి రుచి చూపిస్తామని, నిరుద్యోగుల సంఘటిత శక్తి చాటి కెసిఆర్ గుండెల్లో నిద్ర పోయి, ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బీజేవైఎం వెనక్కి తగదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శులు పొలోజు సంతోష్, పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బోయిని వంశీకృష్ణ, దళిత మోర్చ జిల్లా కార్య దర్శి జెల్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి మంద దేవేందర్, బీజేపీ జిల్లా నాయకులు పొన్నం శ్రీనివాస్, జెరిపోతుల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వినర్ బోయిని ప్రశాంత్, దేవునూరి రాజ్ కుమార్, యువ మోర్చ ప్రధాన కార్యదర్శులు గుళ్ల సాయికృష్ణ, దాసరి హరి క్రిష్ణ, తాటిపెల్లి వినయ్,నక్క రాజేందర్, చామకుర శేఖర్, ఎర్రోజ్ సాయి క్రిష్ణ, పేసరి హరీష్, సందెబోయిన నగేష్, కక్కేర్ల రాఖేష్, చిలుకమూరి నవీన్, గోలి ప్రథినవ్, బుర్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కోరుట్ల టౌన్ 08 (ప్రజామంటలు):** పట్టణ కేంద్రంలోని ఏఎంసీ యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని మంగళ వారం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించి మాట్లాడుతూ.... రైతులు దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లాభాలు పొందాలన్నారు. రైతుల ప్రయోజనాల ను కాపాడుతున్న ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీవో వినోద్ కుమార్, డి.సి. ఎం.ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్, రైతు సమన్వయ జిల్లా అధ్యక్షులు చిటి వెంకట్రావు, ఎంపిపి తోట నారాయణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుడ్ల లక్ష్మి మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, టి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, సర్పంచులు, ప్యాక్స్ చైర్మన్లు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, పట్టణ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీని సంస్కరించాలి!

నీరుగారుతున్న ఉపాధిహామీ పథకం ప్రగతి వైపు పరుగెత్తేలా కేంద్రం పథకాన్ని సరళీకరించాలి. పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై చర్చించి రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోవాలి. ఉపాధిహామీ పథకంతో గ్రామాల్లో కూలీలు దొరకని పరిస్థితి ఏర్పడింది. అదే సందర్భంలో ఉపాధి పనుల ద్వారా గ్రామాల్లో పినికి వచ్చే పనులు జరగడం లేదని,నిధులు దుబారా అవుతున్నాయన్న ఆందోళనా ఉంది. కేంద్రమే నేరుగా పథకాన్ని నిర్వహించడం వల్ల రాష్ట్రంలో ఏ పనులు చేపట్టాలో..ఏవి చేయించుకోవాలో రాష్ట్రాలకు అధికారం లేకుండా పోయింది. దశాబ్దంన్నర దాటినా ఇంతకాలం ఉపాధి పనులను చూస్తే బూడిదలో పోసిన పన్నీరుగా మారుతోంది. ఉపాధిహామీని గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకునే వెసలుబాటు ఉంది. ఉపాధి పథకం,నిధులు, వినియోగంపై తెలుసుకుని తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునే ప్రణాళికలు సిద్ధం చేసుకోగలగాలి. ప్రణాళికల ద్వారా గ్రామాలనుముందుకు తీసుకుని వెళ్లే అవకాశం రాష్ట్రాలకు ఉండాలి. ఇటీవలి బడ్జెట్‌లో ఉపాధికి కొంతమేర నిధులు తగ్గాయి. ఈ పథకం మార్గదర్శ కాలను మార్చాలి. నిర్మాణాత్మక పనులను రాష్ట్రాల అజమాయిషీలో కొనసాగించాలి. ఈ విషయంలో పార్లమెంటులో ఆయారాష్ట్రాల ఎప్పిలు ఉమ్మడిగా చర్చించాలి. కేంద్రం కూడా రాష్ట్రాల అభిప్రాయలను తీసుకుని పథకాన్ని మరింత పక్కాగా అమలు చేసేలా తయారుచేయాలి. గ్రామీణ నిరుపేదలకు కూలీ కల్పించడంతో పాటు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకం లక్ష్యం నెరవేరడం లేదు. సిబ్బంది నిర్లక్ష్యం.. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేమితో ఉపాధి పథకం నీరుగారిపోతోంది. ఓ పక్క గ్రామాల్లో కూలీ దొరక్క అల్లాడుతున్న పేదలకు నిరాశను మిగిలిస్తోంది. కూలీ దొరకడం లేదని కూలీలు అంటున్నారు. కూలీలు దొరక్క అసవ్థలు పడుతున్నామని రైతులు అంటున్నారు. గ్రామాల్లో ప్రజలు కూడా ఇదే బాధను వ్యక్తం చేస్తున్నారు. మరి వీరంతా ఏమవుతున్నారు. ఎక్కడ లోపం ఉంది. ఎక్కడ సమన్వయం లోపించింది. అన్నదే అంతుచిక్కని వ్యవహారంగా ఉంది. ప్రధానంగా కేంద్ర,రాష్ట్రాల మధ్య సమన్వయం కుదరడం లేదు. పనుల విషయంలో ప్రణాళికలు లేవు. వేలాది కోట్లు ఉపాధిహామీలో వెచ్చిస్తున్నా బూడిదలో పోసిన పన్నీరులా తయారయ్యింది. గ్రామాల్లో పనులు దొరక్క.. చేతిలో డబ్బులు లేక..నిత్యావసర సరకులు కొన లేక ఇబ్బందులు పడుతున్న అనేక మంది పేదలకు పనులు కల్పించి ఆర్థిక భరోసా అందించాలనే ఉద్దేశం తో కేందప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రారంభంలో కొన్ని పనులకే పరిమిత మైన ఈ పథకం.. 52రకాల పనులకు ఈ పథకాన్ని వర్తింపజేసింది. గ్రామాల్లో నీటి సంరక్షణ కోసం చేపడుతున్న పనులు, వ్యవసాయ బావుల నిర్మాణం, ఇంకుడుగుంతలు, మట్టికట్టలు, బావుల పూడికతీత, నాడేపు కంపోస్టు, వర్మీకంపోస్టు నిర్మాణా లు, వంట గదులు, పాఠశాలల మరుగుదొడ్లు, శ్మశానవాటికలు తదితర వాటిని చేపట్టాల్సి ఉంది. పనులు చాలా ఉన్నప్పటికీ.. వాటిని చేయించడంలో గ్రామీణ స్థాయిలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పాటు ప్రభుత్వం నుంచి ఉపాధిహామీ డబ్బులు సైతం సకాలంలో రాకపోవడంతో కూలీలు ఈ పనులకు వెళ్లేందుకు అనాసక్తి చూపుతున్నట్లు సమాచారం. పనులకు సాంకేతి కత కూడా అనుసంధానించి నిబంధనల మేరకు పనులు చేయాల్సి ఉంటుంది. పల్లెప్రగతితో తెలంగాణలో సిఎం



కెసిఆర్ తీసుకున్న నిర్ణయంతో గ్రామాల్లో అభివృద్ధి సాకారం కానుంది. తాజాగా సిఎం కెసిఆర్ నిధులను సంపూర్ణంగా వినియోగించు కొని గ్రామాల్లో హరితహారం, వైకుంఠ ధామాల నిర్మాణం చేపట్టాలని అధికా రులను ఆదేశించారు. ఇది ఓ రకంగా సరైన దిశలో నిధులను ఉపయోగించుకునే కార్యక్రమంగా చూడాలి. సర్పంచ్‌లకు దిశానిర్దేశం చేయడంతో గ్రామాల్లో అభివృద్ధి పట్టాలకు ఎక్కుతుంది. నరేగా నిధులతో పాటు రాష్ట్ర బడ్జెట్ నిధులు, ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి నిధులు కూడా ఉపయోగించుకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది. నరేగా పథకం కింద కేంద్రం రాష్ట్రానికి ఎంత మొత్తంలో డబ్బులు ఇస్తుందో అంతే మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించ డం ద్వారా పనులను సత్వరం చేసే అవకాశం ఉంటుంది. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలోనే నరేగా పనులు జరుగాలి. గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించడానికి నిధులను ఉపయోగిం చాల్సిన అసవరాన్ని గుర్తించాలి. అన్ని గ్రామాలకు కచ్చితంగా బీటీ రోడ్లు ఉండేలా రహదారుల వ్యవస్థను నిర్మించాలి. గ్రామాల్లో జరుగుతున్న పనులను ప్రజా ప్రతినిధులు, అధికారులు అయ్యేలా నిఘా పెట్టాలి. ఇలా చేస్తూ పోతే కొంతకాలానికైనా అభివృద్ధి కళ్లకు కనిపిస్తుంద నడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే ప్రతి గ్రామంలో మొక్కలు నాటి, రక్షించాలి. గుంతలు తవ్వడానికి, నీళ్లు పోయడానికి, ఇతరత్రా పనులకు ఉపాధి నిధులను పూర్తిగా వినియోగించుకోవాలి. అటవీశాఖ అధికారుల సలహాలు, సాంకేతిక సహకారంతో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నర్సరీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. మొక్కలు పెట్టడం, వాటిని రక్షించడంలాంటి బాధ్యతలు గ్రామ పంచాయతీలు చేపట్టాలన్న నిబంధ నలు విధించాలి. గ్రామాలను అభివృద్ధి చేసుకునేలా సర్పంచ్‌లకు బాధ్యతలు కల్పించాలి. గెలుపొందారు. నిధులకు ఇబ్బంది లేకుండా ఉపాధి పథకాన్ని గ్రామాల అభివృద్ధికి జోడించాలి. రహదారులు లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. విద్యుత్ లేని గ్రామాలు ఉన్నాయి. అలాంటి గ్రామాల సర్పంచ్‌లు చొరవ తీసుకుని ముందుకు సాగాలి. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు కచ్చితంగా బీటీ రోడ్లు ఉండాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుని ఇందుకు ఉపాధి పనులను జోడించేలా పథకంలో మార్పులు చేర్పులు చేయాలి. సర్పంచ్‌లంతా తమ గ్రామాలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వీటి కోసం వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి, పనులు ప్రారంభించేలా కార్యాచరణ సాగేలా చూడాలి. అప్పుడే గ్రామాల్లో పనులు దక్కడమే గాకుండా పల్లెల ప్రగతికి మార్గం దక్కనుంది. ఆయా గ్రామాల సర్పంచ్‌ల ప్రతిభ,పట్టుదల తోడైతే ప్రగతి సాధ్యం కానుంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# ఎవరుగొప్ప?

రామయ్య అనే రైతు వద్ద తెల్లఆవు ఉండేది. తెల్లఎద్దులుఉండేవి.నల్లమేక ఉండేది. ఎర్రకుక్క ఉండేది. మచ్చలపిల్లి ఉండేది. ఎర్ర పెట్టకోడి ఉండేది. కుక్కపిల్లి,ఇంట్లో ఉండేవి. మిగిలినవి ఇంటి ఎదురుగా ఉన్నపాకలో ఉండేవి.

రామయ్యకు జంతువులంటే చాలా ప్రేమ. వాటిని బాగా చూసుకునేవాడు. అవి అప్పుడప్పుడూ కలిసి కబుర్లు చెప్పుకునేవి. ఒకరోజు కుక్క, పిల్లి పాకలోకి వెళ్ళాయి. ఆరోజు వర్షంపడి బయట బురదగా ఉండటంతో అన్నీ పాకలోనే ఉన్నాయి. అవి



కబుర్లు మొదలు పెట్టాయి. మాటలమధ్యలో తెల్లఆవు" నేను ఇచ్చే లీటర్లపాలు అమ్ముకుని, ఆడబ్బుతో మన యజమాని నాలుగు మెతుకులు తింటున్నాడు. మీకూ పెడుతున్నాడు. కాబట్టి నేను గొప్ప. నన్ను అందరూ గౌరవించాలి"అంది.

నల్లమేక తల విదిలించి " నేనూ పాలు ఇస్తున్నాను.నాపాల డబ్బుతోనే మీకు తిండి పెడుతున్నాడు.అందరికంటే నేను గొప్ప. మీరందరూ నన్ను గౌరవించాలి"అంది.

ఎర్రకోడి ఒక్కసారిగా ఒళ్ళువిదిల్చి "నేను పెట్టే గుడ్లు అమ్మగా వచ్చిన డబ్బుతో బతుకుతున్నాడు.మీకింత తిండి పెడుతున్నాడు.మీఅందరికంటే నేనే గొప్పదాన్ని.నన్ను గౌరవించండి"అంది.

"మేము పొలం దున్ని పండిస్తున్న పంటను అమ్ముకుని మన యజమాని బతుకుతున్నాడు. మీకూ కడుపునిండా తిండి పెడుతున్నాడు. మేమేగొప్ప. మమ్మల్ని గౌరవించాలి" అన్నాయి తెల్లఎద్దులు.

మచ్చలపిల్లి 'మ్యావ్' మని ఒక్కఅరుపు అరిచి"ఇంట్లో నిల్వ ఉంచుకున్న తిండి గింజలను ఎలుకలు తినిపోతే, మనయజమానికీ, మీకూ తిండి ఉండదు. ఒక్కఎలుకా రాకుండా ఎలుకలబారినుండి ఆహారపదార్థాలను కాపాడుతున్నాను. నేను మీఅందరికంటే గొప్పదాన్ని. నన్ను అందరూ గౌరవించాలి"అంది.

అన్నిటిమాటలనూ వింటున్న ఎర్రకుక్క కోపంగాచూసి'భౌభౌ 'మంటూ ఒక్కఅరుపు అరిచి"నేను రాత్రీపగలు కష్టపడి మనయజమాని ఇంట్లోని ధనాన్ని, ధాన్యాన్ని దొంగలబారినుండి కాపాడుతున్నాను. నేను లేకుంటే దొంగలు దోచుకెడతారు.అప్పుడు మీరందరూ పస్తులే. కాబట్టి అందరి కంటే నేను గొప్ప. అందరూ నన్ను గౌరవించాలి"అంది.

ఈ విధంగా అవి వాదించుకుంటూ ఉండగా రామయ్య పాకలోకి వచ్చాడు.

"మనలోఎవరుగొప్పోమన యజమానిని అడుగుదాము"అంది కోడి.

అవి రామయ్యకు తమవాదనలు వినిపించాయి.వాటిమాటల్లో ప్రపంచంలో తామేగొప్ప అనే గర్వాన్ని గమనించాడు రామయ్య. వెంటనే కుక్కను, పిల్లిని, కోడిని మిగిలినవాటితో పాటు తాడుతో కట్టేశాడు. రేపు వచ్చి ఎవరు గొప్పనో చెబుతానని వెళ్ళిపోయాడు.

తెల్లవారింది.రామయ్య పాక వైపు రాలేదు. అన్నీ ఆకలితో నకనకలాడుతున్నాయి. సాయంకాలమైంది.అవి ఆకలితో అల్లాడిపోతున్నాయి.అప్పుడు వచ్చాడు రామయ్య.

ఆవును,నల్లమేకను పాలు ఇవ్వమన్నాడు. "తిండి,నీళ్ళు లేక ప్రాణం పోయేలా ఉంది. పాలు ఎలా వస్తాయి" అన్నాయి.

కోడిని గుడ్డు పెట్టమన్నాడు.

"గింజలు లేక ఆకలితో ప్రాణంపోయేలా ఉంది. గుడ్డు ఎలా వస్తుంది?" అంది. ఎద్దులను పొలానికి పోదామన్నాడు. తిండి,నీళ్ళు లేక శక్తి చచ్చిపోయింది. రాలేమన్నాయి.

పిల్లినిఎలుకలను పట్టమన్నాడు. "తిండిలేక కదిలే శక్తి లేదు" అంది పిల్లి.

కుక్కను ఇంటికాపలాకు రమ్మన్నాడు. తిండి,నీరు లేక అల్లాడిపోతున్నాను. కదలలేను"అంది.

రామయ్య నవ్వి "రెండురోజులు ఆహారం, నీళ్ళు లేకుంటే దేనికీ పనికి రాకుండా పోయారు.మీరు గొప్పెలాగవుతారు? ఈసృష్టిలో ప్రకృతి గొప్పది. పంచభూతాలు ప్రకృతిలో భాగం. ఆహారం, నీరు జీవులకు ప్రకృతి ప్రసాదించిన వరాలు. మొక్కలనుపెంచడం,చెట్లను నరకకుండా కాపాడుకోవటం,ఆహారాన్ని,నీటిని వృధాచేయకుండా పొదుపుగా వాడుకోవటం,ప్రకృతిని కలుషితం చేయకపోవడం వంటి పనులద్వారా మనం ప్రకృతిని గౌరవించాలి.గర్వం ఎప్పుడూ మంచిది కాదు."అన్నాడు.

వాటికి జ్ఞానోదయమయింది. సిగ్గుతో తలొంచుకున్నాయి.రామయ్య వాటికి ఆహారం,నీళ్ళు తెచ్చిఅందించాడు.

ప్రకృతికి మనస్సులో నమస్కరించుకుని తినడం ప్రారంభించాయి.

-డి.కె.చదువులబాబు.
ప్రొద్దుటూరు, 9440703716

# యూపిలో మరోమారు బిజెపికే అధికారం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8 : ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ రెండోసారి అధికారాన్ని చేపడుతుందని వస్తున్న సర్వేలు బిజెపి శిబిరంలో ఉత్సాహాన్ని నింపుతోంది. బిజెపి కూడా ఇక్కడ మరోమారు అధికారంలోకి రావాలని కోరుకుంటోంది. మిగతా రాష్ట్రాలు ఎలా ఉన్నా యూపి చేజారకుండా చూసుకుటోంది. అయితే అన్ని రాష్ట్రాల్లో నిరుద్యోగం ప్రధాన పాత్ర పోషఇంచబోతోంది. నిరుద్యోగ యువత గణనీయంగా పెరిగింది. వీరి ఓటు ఎటు అన్నది ఆసక్తిగా ఉంది. ఈ క్రమంలో వీరు నిర్ణయాత్మకంగా మారనున్నారు. యూపిలో శాంతిభద్రతలుకూడా ప్రభావం చూపనున్నాయి. యూపీలో 403 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ ఈ సారి కొన్ని సీట్లు కోల్పోయినా.. మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 225-237 సీట్లు సాధిస్తుందని ఈ సర్వే అంచనా వేసింది. ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్‌లో హంగ్ అసెంబ్లీ కొలువు దీరనుందని ఏబీపీ-సీవోటర్స్ ఒపీనియన్ పోల్ సర్వే స్పష్టం చేసింది. పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) హవా ఉంటుందని వెల్లడించింది. సమాజ్‌వాదీ పార్టీ(ఎ?సపీ) గతంలో కంటే కొంత మెరుగ్గా 139-151 సీట్లను సాధిస్తుందని, బీఎస్పీకి 13-21 సీట్లే వస్తాయని, కాంగ్రెస్ 4-8 స్థానాలకు పరిమితమవుతుందని పేర్కొంది. పంజాబ్‌లో 117 స్థానాలకు గాను.. ఆప్ 55-63 సీట్లలో పాగా వేస్తుందని, కాంగ్రెస్ 24-30 సీట్లతో రెండో స్థానంలో నిలుస్తుందని, శిరోమణి అకాలీదళ్‌కు 20-26 సీట్లు, బీజేపీకి 3-11 స్థానాలు దక్కుతాయని ఈ సర్వే వెల్లడించింది. ఉత్తరాఖండ్‌లో 70 సీట్లకు గాను మేజిక్ ఫిగర్(36) అవకాశాలు బీజేపీ, కాంగ్రెస్‌కు ఉన్నాయని ఏబీపీ-సీవోటర్స్ సర్వే అంచనా వేసింది. బీజేపీకి 31-37 స్థానాలు, కాంగ్రెస్‌కు 30-36, ఆప్‌కు 2-4 సీట్లు వస్తాయని పేర్కొంది. మణిపూర్‌లో 60 అసెంబ్లీ స్థానాలుండగా.. బీజేపీకి 21-25 సీట్లు, దాని మిత్రపక్షం నాగా పీపుల్స్ ఫ్రంట్(ఎన్‌పీఎఫ్)కు 6-10 సీట్లు వస్తాయని తెలిపింది. గోవాలోనూ హంగ్ అసెంబ్లీ తప్పదనిఒపీనియన్ పోల్ సర్వే అంచనా వేసింది. 40 స్థానాలకు గాను బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌ను సాధించలేదని, ఆ పార్టీకి 14-18 సీట్లు వస్తాయని తెలిపింది. అయితే పంజాబ్‌లో అమరీందర్ పార్టీతో గట్టెక్కాలనుకున్నా ఆప్ దెబ్బ కొడుతుందని అంటున్నారు. అక్కడ నిరుద్యోగం బాగా ప్రభావంచూపనుంది. అప్పాయింట్‌మెంట్ల సమయంలో ఆగిపోయి, కోర్టుల్లో కేసు విచారణల కోసం ఎదురుచూస్తూ వుండిపోవడం ఎక్కువవుతుండడం వల్లే పంజాబ్‌లో ప్రస్తుతం లక్షా 30వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. విద్యా శాఖలో అధికంగా 19,300 ఖాళీలు వున్నాయి. ఆ తర్వాత పోలీసు, ఆరోగ్య శాఖల్లో వున్నాయి. 23 ఏళ్ల గ్యాప్ తర్వాత ప్రభుత్వ కాలేజీల్లో 1158 పోస్టుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిక్రూట్‌మెంట్‌కి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికి విధించిన నిబంధనలు వివాదాస్పద మయ్యాయి. దాంతో అభ్యర్థులు కోర్టుకెళ్లారు. దీనిపై ఈ నెల 17న విచారణ జరగాల్సి వుంది. మహిళలకు రిజర్వేషన్ నిబంధనల అమల్లో యూనివర్శిటీల పక్షపాత వైఖరిని కూడా ఉద్యోగార్థులు ప్రశ్నిస్తున్నారు. ఎస్‌సిలకు 25శాతం, ఇతర వెనుకబడిన తరగతులకు 12శాతం, మహిళలకు 33శాతం రిజర్వేషన్ తప్పనిసరని ప్రభుత్వ రిజర్వేషన్ విధానం పేర్కొంటోంది. ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన మహిళలైతే వారికి మహిళల రిజర్వేషన్ ప్రయోజనాలే అందజేయడాన్ని ప్రశ్నిస్తున్నారు. మొత్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ నిరుద్యోగం ప్రధానంగా ప్రభావం చూపనుంది.

# భీష్మాష్టమి



మాఘ శుక్ల సప్తమి మొదలు ఏకాదశి వరకు గల ఐదు రోజులను భీష్మ పంచకాలుగా భావిస్తారు. భారత యుద్ధం సమయంలో క్షతగాత్రుడై, దక్షిణాయనంలో ప్రాణం వదలడానికి ఇష్టం లేని భీష్ముడు ఉత్తరాయణం వచ్చే వరకూ, అంపశయ్యపై పరుండి ఉండి, మాఘ శుక్ల సప్తమి నుండి ఐదు రోజులలో రోజుకొక ప్రాణాన్ని విడనాడారని చెపుతారు. కాల నిర్ణయ చంద్రిక, నిర్ణయ సింధు, ధర్మసింధు, కాల మాధవీయం మున్నగు గ్రంథాలు మాఘ శుద్ధాష్ట మిని భీష్మ నిర్యాణ దినంగా చెపుతున్నాయి. కార్తీక బహుళ అమావాస్య నాడు భారత యుద్ధ ప్రారంభ దినంగా భావించ బడుతుంది. కార్తీక మాసంలో రేవతీ నక్షత్రం నాడు శ్రీకృష్ణుడు, కౌరవుల వద్దకు రాయబారానికి పయనమైనట్లు భారతంలో ఉంది. కార్తీక పౌర్ణమినాడు కృత్తికా నక్షత్రం అవుతుంది.

కృత్తికా నక్షత్రానికి మూడవ పూర్వపు నక్షత్రం రేవతి. ఆనాటి గణనలో రేవతీ నక్షత్రం శుద్ధ త్రయో దశి అవుతుంది. రాయబారిగా వెళ్ళిన కృష్ణుడు హస్తినాపురంలో కొద్ది రోజులున్నాడు. వస్తూ కర్ణునితో మాట్లాడాడు. సదరు సంభాషణలో శ్రీకృష్ణుడు జ్యేష్టా నక్షత్రంతో కూడిన అమావాస్య నాడు యుద్ధం ప్రారంభం కాగలదని కర్ణునికి చెపుతాడు. భీష్ముడు అంశయ్యపై యాభై ఎనిమిది రోజులు ఉన్నట్లు భారతంలో స్పష్టపరచ బడింది. భీష్మాచార్యులు యుద్ధం చేసింది పది రోజులు. భారత యుద్ధం ప్రారంభమైన కార్తీక బహుళ అమావాస్య నుండి 68 రోజులు లెక్కిస్తే వచ్చేది మాఘ శుద్ధాష్టమి. అదీగాక భారత యుద్ధ ప్రారంభంలో అర్జునుడు బంధు వధకు శంకిస్తాడు. ఆ సందర్భం లోనే శ్రీకృష్ణుడు, విజయునికి తత్త్వోపదేశం చేస్తాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. ఈ ఉపదేశం యుద్ధం ప్రారంభ దినాన జరిగింది. ఆ దినాననే గీతా జయంతి (భగ వద్గీత పుట్టినదినం)గా జరపడం కొన్ని చోట్ల ఉంది. కనుక మాఘ శుక్లపక్ష అష్టమియే భీష్మ నిర్యాణ దినంగా భావిస్తారు.

మహాతపస్వి అయిన భీష్ముడు పితృభక్తికి, ఇచ్చినమాట నిలబెట్టు కోవడానికి, శౌర్యసంపదకు ఓ గొప్ప ఉదాహరణ. అపారమైన శాస్త్రవిజ్ఞానాన్ని, ధర్మతత్వాన్ని, పరమాత్మతత్వాన్ని కూడా చక్కగా అవగతం చేసుకున్నాడు. అంపశయ్య మీద ఉన్నప్పుడు కృష్ణ భగవానుడి ప్రోత్సాహంతోనే ధర్మరాజుకు గొప్ప జ్ఞానాన్ని ప్రబోధించాడు. వర్ణాశ్రమ ధర్మాలు, రాజ ధర్మాలు, ఆపద్ధర్మాలు, మోక్ష ధర్మాలు, శ్రాద్ధ ధర్మాలు, స్త్రీ ధర్మాలు, దాన ధర్మాలు, ఇలాంటి ఎన్నెన్నో ధర్మాలను గురించి ధర్మరాజుకు ఉన్న ధర్మసందేహా లన్నింటినీ తీర్చి సమాధానా లిచ్చాడు భీష్ముడు. ఆనాడు ధర్మరాజుకు ఉపదేశించిన విష్ణు సహస్రనామాలు ఈనాటికీ ప్రజల నాలుకల మీద నానుతూనే ఉన్నాయి.

పద్మ పురాణంలో, హేమాద్రి వ్రత ఖండంలో భీష్మాష్టమి గురించి చెప్పబడింది. భీష్మాష్టమి రోజున భీష్మునికి తిలాంజలి సమర్పించే వారికి సంతాన ప్రాప్తి కలుగు తుందని విశ్వాసం. ఈనాడు భీష్మునికి తర్పణం విడవాలని స్మృతి కౌస్తుభం తెలుపుతున్నది. కృత్యసార సముచ్చయాధారంగా భీష్మాష్టమి శ్రాద్ధదినం. భీష్మ ద్వాదశి వ్రతం ఈ దినాననే ప్రారంభిస్తారని నిర్ణయ సింధువు స్పష్ట పరుస్తున్నది.

భీష్మాష్టమి భారత దేశమంతటా జరుపుకోవాల్సిన పర్వమని వ్రతోత్సవ చంద్రిక సూచిస్తున్నది. కొందరు పంచాంగకర్తలు ఈనాటి వివరణలో నందినీ పూజ, భీష్మాష్టమిగా పేర్కొంటారు. "వైయాఘ్ర సద్య గోత్రాయ సాంకృత్య ప్రవరాయచ, అపు త్రాయ తదామ్యే తజ్జలం భీష్మాయవర్మణే, వసూ నామావతారాయ శంతనోరాత్మజాయచ, అర్ఘ్యం దదామి భీష్మాయ ఆబాల బ్రాహ్మచారిణే". అంటూ ఈదినం నాడు భీష్ములకు తర్పణం విడవాలని అమాదేర్ జ్యోతిషి పేర్కొంటున్నది. ఈనాడు తర్పణం శ్రాద్ధం చేసిన వారికి సంవత్సర పాపం నశిస్తుందని భావన.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# సేద్యంలో మార్పులకు వ్యవసాయశాఖ ప్రణాళిక

## రైతులకు లాభం వచ్చే పంటలకు ప్రోత్సాహం

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం

హైదరాబాద్,ఫిబ్రవరి8 : పంట కాలనీలను ఏర్పాటు చేసి సేద్యంలో విప్లవాత్మక మార్పులు తెస్తామని సీఎంకెసిఆర్ పకటించినట్లుగానే రంగంలోకి దిగారు. పంట కాలనీలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలనే ముఖ్యమంత్రి ఆదేశాలతో కదిలిన ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ సూచనలతో కార్యాచరణ చేస్తున్నారు. చేశారు. రాష్ట్ర వ్యవసాయరంగ స్వరూపాన్ని మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మూస పద్ధతిలో నడుస్తున్న ప్రస్తుత సేద్యపు విధానాల నుంచి రైతులను ఆధునికం వైపు నడిపించే బృహత్తర పథకానికి వేగంగా అడుగులు వేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండిస్తే మార్కెట్‌లో అడ్డగోలు దోపిడీకి గురవుతూ తీవ్ర నిరాశలో కూరుకుపోయి చివరకు కాడిని వదిలేసిన వాళ్లు ఎందరో ఉన్నారు. అందుకే ప్రభుత్వం రైతులు నష్టపోకుండా ఉండేదుకు క్రాప్ కాలనీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కేంద్రం బియ్యంకొనుగోళ్లకు వెనక్కి తగ్గడంతో ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేశారు. అక్కడ సత్ఫలితాలు రావడంతో రాష్ట్రమంతా అమలుకు నిర్ణయించారు. ఒక ప్రాంతంలో రైతులు ఎక్కువగా పండించే పంటలను సర్వే చేసిన తర్వాత వాటికి అనుబంధంగా ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పే పక్రియ ఉంటుంది. రైతులు పండించిన పంటను అడ్డగోలుగా కాకుండా ప్రాసెసింగ్ చేసి అత్యంత నాణ్యతతో డిమాండ్ చోటుకు తరలించి అమ్ముతారు. దీంతో రైతులు అధిక లాభాలు పొందే వీలుంటుంది. ఇందుకోసం ఎంపిక చేసిన గ్రామాల్లో శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. పంట కాలనీల ఏర్పాటుకు సంబంధించి జిల్లాలోని రైతుల వివరాల కోసం సమగ్ర సర్వే నిర్వహించ నున్నారు. పంట కాలనీల కోసం చేపట్టనున్న సర్వే సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు అన్ని



వివరాలూ తీసుకుంటారు. రైతులకు భూమి విస్తీర్ణం, నీటి పారుదల వసతి కూడా సేకరిస్తారు. రైతు భూమి స్వభావంతో పాటు, రైతులు వానాకాలంలో, యాసంగిలో పండించే పంటల వివరాలను కూడా రాసుకుంటారు. మార్కెటింగ్ సౌకర్యాలు, రైతులు తీసుకున్న రుణాలు, పంటకు చేసిన ఇన్సూరెన్స్ వివరాలను సైతం పొందు పరుస్తారు. రైతులకు ఉన్న పశువుల సంఖ్యను, ఆ రైతుకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన ఉందా అనే విషయాన్ని కూడా తెలుసుకుంటారు. ఇక ఈ ప్రాంతంలో ఏ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పితే బా గుంటుందనే అభిప్రాయాన్ని కూడా తీసుకుంటారు. రైతులు కుటుంబంలో ఉండే స్వయం సహాయక సభ్యుల సభ్యుల వివిరాలు, గ్రూప్ వివరాలను సేకరిస్తారు. డ్వాక్రా సంఘాల మహిళల భాగస్వామ్యంతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయనుండగా, వారి ఆజమాయిషీ లోనే అవి కొనసాగడానికి ప్రయత్నిస్తారు. కాగా, కూరగాయల సాగు ప్రధానంగా ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

# ఎలాంటి ఆంక్షలు లేవు

మొదటిపేజీ తరువాయి..

2 శాతం కంటే తక్కువగా ఉందని తెలిపారు. అత్యధిక పాజిటివిటీ రేటు 5 శాతానికి వెళ్లిందన్నారు. ఫీవర్ సర్వే ద్వారా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కిట్లు అందజేశారని చెప్పారు.
కొవిడ్ వల్ల రెండేండ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని శ్రీనివాస్ రావు తెలిపారు. ఐటీ సంస్థలు వర్క్ ఫ్రం హోం విరమించుకోవచ్చని సూచించారు. అన్ని సంస్థలు వంద శాతం పని చేయవచ్చు అని చెప్పారు. ఉద్యోగులు పూర్తి సంఖ్యలో కార్యాలయాలకు వెళ్లొచ్చన్నారు. విద్యాసంస్థలను పూర్తిగా ప్రారంభించామని తెలిపారు. ఆన్‌లైన్ తరగతులతో పిల్లల్లో మానసిక సమస్యలు రావొచ్చన్నారు. కేసులు తగ్గినా మాస్కులు ధరించాలని ఆదేశించారు. అందరూ కొవిడ్ టీకా తీసుకోవాలి అని డాక్టర్ శ్రీనివాస్ రావు సూచించారు. కరోనా మూడు వేవ్‌ల రూపంలో ప్రపంచాన్ని పట్టి పీడించిందన్నారు. ఫస్ట్ వేవ్ 10 నెలలు, సెకండ్ వేవ్ 6 నెలలు, థర్డ్ వేవ్ మూడు నెలలు మాత్రమే ఉందని అన్నారు. ఇకముందు ఎలాంటి ఆంక్షలు అక్కర్లేదన్నారు. కేంద్రం కూడా ఆంక్షలు ఎత్తివేసిందని డీహెచ్ చెప్పారు. అలాగే ఎన్ని వేరియంట్లు వచ్చినా ఎదుర్కోగలమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పట్లో కొత్త వేరియంట్లు వచ్చే అవకాశం లేదన్నారు. వ్యాక్సిన్‌తోనే కరోనాను సమర్థంగా ఎదుర్కొన్నామని తెలిపారు. కేసులు తగ్గినా ఫీవర్ సర్వే కొనసాగుతుందన్నారు. కరోనాను సీజనల్ ఫ్లూగా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని డీహెచ్ శ్రీనివాస్ వెల్లడించారు. ప్రభుత్వ జాగ్రత్తలతో కరోనా నుంచి బయటపడ్డామని అన్నారు. ఫీవర్ సర్వే మంచి ఫలితాలు ఇచ్చిందని చెప్పారు. వారం రోజుల్లోనే మొదటి విడత ఫీవర్ సర్వే పూర్తవుతుందని పేర్కొన్నారు. రెండు నెలల్లోనే థర్డ్ వేవ్ ముగింసిందన్నారు. కరోనా నుండి త్వరగా బయటపడటానికి వ్యాక్సిన్ సమర్థవంతంగా పని చేసిందని వెల్లడించారు. భవిష్యత్ లో ఎలాంటి వేరియెంట్ వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు కరోనా జాగ్రత్తలు పాటిస్తు రెగ్యులర్ లైఫ్ లీడ్ చేయవచ్చని చెప్పారు. సమ్మక్క,సారక్క జాతరలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. మొదటి డోస్ వ్యాక్సిన్ 100 శాతం పూర్తి చేశామన్నారు. రెండో డోస్ 82 శాతం పూర్తి అయిందని తెలిపారు. టీనేజ్ వ్యాక్సిన్ మొదటి డోస్ 73 శాతం పూర్తి అయిందని వెల్లడించారు. కొత్త వేరియెంట్ వచ్చే అవకాసం చాలా తక్కువ అని చెప్పారు. కరోనాను రానున్న రోజుల్లో సాధారణ ఫ్లూగా పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందన్నారు.

## తెలంగాణకు బిజెపి ముందునుంచీ వ్యతిరేకమే

### ప్రధాని మోడీ వ్యాఖ్యలుమరోమారు రుజువు చేశాయి

### కెసిఆర్ బంధువైతే..మోడీ రాబంధువు

### ఏడున్నరేళ్లుగా శనిలా పట్టుకున్నమోడీ

### మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి, జీవన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి8: రాష్ట్ర విభజనకు బీజేపీ వ్యతిరేకమని మరో సారి రుజువైందని టిఆర్ఎస్ మండిపడింది. ప్రధానమంత్రి రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అభ్యంతరకరమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మోదీ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. దేశ సమాఖ్య స్ఫూర్తికి మోదీ వ్యాఖ్యలు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. ప్రజాస్వామ్యంపై బీజేపీకి ఏమాత్రం నమ్మకం లేదని తేలిపోయిందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణపై బీజేపీకి మోదీకి ఎందుకంత అక్కసని ప్రశ్నించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే, అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ విభజనకు మీరు వ్యతిరేకం కాబట్టే విభజన హామీలు అమలు చేయడం లేదా అని అన్నారు. ఏ విభజన స్ఫూర్తితో లోయర్ సీలేరు ప్రాజెక్ట్ సహా, ఏడు మండలాలను ఆనాడు ఆంధ్రలో కలిపారని ప్రశ్నించారు. ఇప్పుడు తెలంగాణ బీజేపీ నేతలు ఏ ముఖం పెట్టుకొని మాట్లాడతారని నిలదీసారు. బీజేపీ నిజ స్వరూపం ఇదే అని మరోసారి చాటి చెప్పారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. నమో అంటే నమ్మక ద్రోహం.. మోసంలా ప్రధాని నరేంద్ర మోదీ మారాడని, పార్లమెంట్ సాక్షిగా ఆయన తత్వం బయటపడిందని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణకు సీఎం కేసీఆర్ బంధువైతే, మోదీ రాబంధువులా తయారయ్యాడని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన పార్లమెంట్‌నే, సంతకం పెట్టిన రాష్ట్రపతిని మోదీ అవమానించారని ఆరోపించారు. మోదీ రాజ్యాంగ, తెలంగాణ ద్రోహి అని.. తక్షణమే మోదీ దేశానికి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చివరకు తెలంగాణకు మద్దతు ఇచ్చిన బీజేపీ నేతలు అద్వానీ, సుష్మా స్వరాజ్‌ను సైతం మోదీ అవమానించారన్నారు. తెలంగాణ వచ్చి ఏడున్నర సంవత్సరాలు అయ్యిందని, అయినా తెలంగాణకు సాడే సాత్‌లా.. తెలంగాణకు శనిలా మారాడాన్నారు. మోదీ వ్యాఖ్యలతో తెలంగాణలో బీజేపీ చచ్చిపోవడం ఖాయమన్న జీవన్‌రెడ్డి.. చిన్న రాష్ట్రాలకు వ్యతిరేకమని ఆయన వ్యాఖ్యలు చెబుతున్నాయన్నారు. తెలంగాణలో పచ్చదనాన్ని చూసి ఓర్వలేకనే మోదీ.. లేని వివాదాన్ని రేపాడని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలుగు రాస్ట్రాల మధ్య చిచ్చుపెట్టేందుకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నాడని, తెలంగాణ అభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు తాము అడుగుతుంటే.. మోదీ ఆదరాక పాత గ్గజెలు అన్నట్లు తెలంగాణ ఏర్పాటునే ప్రశ్నించేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. విభజన చట్టం హామీలు తుంగలో తొక్కి. తెలంగాణ వ్యతిరేకి అని ఇప్పటికే రుజువు చేసుకున్నాడని, మోదీ తీరు చూస్తుంటే తెలంగాణను మళ్లీ ఏపీలో కలిపే కుట్రకు తెర లేపాడా అన్న అనుమానం కలుగుతోందన్నారు. తెలంగాణ కోసం అమరులైన వారిని మోదీ అవమానించారని, తెలంగాణపై విషం చిమ్మిన మోదీ ఊస్ట్రంలోకి వస్తే నిలదీసే పరిస్థితి ఉందని, ప్రధాని పదవికే కళంకం తెచ్చారని విమర్శించారు. రాజ్యసభ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు చాలా దురదృష్టకరమని ఎన్నారై టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం అన్నారు. ఒక పక్క రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదనుకుంటూనే ఎప్పటికప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు.తెలంగాణ ప్రజలంతా గమనిస్తున్నారని, బిజెపి నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. లేకుంటే గతంలో వంద నియోజకవర్గాల్లో డిపాజిట్ గల్లంతు చేసినట్టే రాబోయే రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో అదే భంగ పాటు తప్పదని అనిల్ హెచ్చరించారు.

## మత్తురహిత సమాజం కోసం పాటుపడదాం

**గ్రామాల్లో ఎక్కడా గంజాయి లేకుండా చూడాలి**
**ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలి**
**అవగాహనా సదుస్సులో డిసిపి అరవింద్ బాబు పిలుపు**

నిజామాబాద్,ఫిబ్రవరి8: గంజాయి, డ్రగ్స్ రహితం సమాజంను మార్చే క్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు , అధికారులు భాధ్యతగా సహకరించాలని డిసిపి అరవింద్ బాబు పిలుపునిచ్చారు..నేటి యువతను వినాశనం వైపు తీసుకెళుతున్న డ్రగ్స్, గంజాయి కల్చర్‌ను నిర్మూలించడం మన అందరి బాధ్యత అని అన్నారు. అందుకు గ్రామాలలో ప్రజలు,ప్రజాప్రతినిధులు తమ గ్రామాలను డ్రగ్స్, గంజాయి రహిత గ్రామాలుగా మార్చేందుకు దృఢ నిశ్చయంతో ఉండాలని అన్నారు. నిషేధిత డ్రగ్స్, గంజాయి గ్రామాలలో ఉత్పత్తి, సరఫరా, వినియోగించే వారి పై ప్రత్యేక నిఘా ఉంచి గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డ్రగ్స్ , గంజాయిని ఉత్పత్తి, సరఫరా చేసే వారి వెనుక ఎంతటి వారు ఉన్న, ఏ పార్టీ వారు ఉన్న వదిలే ప్రశక్తి లేదని అన్నారు. అట్టి వారి పై పిడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డిచ్‌పల్లిచదర్పల్లి సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ గంజాయి రహితంగా మార్చేందుకు సర్పంచ్, ఎంపీటీసీ లు, వార్డ్ మెంబెర్స్, విలేజ్ సెక్రటరీలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజలు బాధ్యతాయుతంగా కంకణ బద్ధులై ఉండాలని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు వ్యసనాలకు పాల్పడి మెంటల్‌గా, ఫిజికల్ గా ఫిట్నెస్ ను కోల్పోవడం, అనారోగ్యం బారినపడటమే కాకుండా తాము ఏమి చేస్తున్నామో అనే సెన్స్ ను కోల్పోయి, ఆర్థిక పరితిస్థితులు దిగ జారీ నేరాలకు పాల్పడటం జరుగుతుందని అన్నారు. యువతపై అంతగా ప్రభావం చూపే డ్రగ్స్ ,గంజాయి పదార్థాల ఉత్పత్తి, సరఫరాను తమ ప్రాంతంలో గుర్తించి పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. గ్రామ స్థాయిలో ప్రత్యేక ఇన్ఫర్మేషన్ కు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇండ్ల దగ్గర గాని, బయట పొలాలలో, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అసైన్డ్ భూములలో గంజాయి మొక్కలు దొరికిన ఆ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే పట్టా భూములలో గంజాయి దొరికిన ఆ భూమి యజమానికి రైతుబంధు రాకుండా కలెక్టర్ ద్వారా రద్దుచేయడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి మొక్కలు దొరికిన సంబంధికుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయిని సమూలంగా అరికట్టడంలో ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామ ప్రజల పై కూడా బాధ్యత ఉందని అన్నారు. సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలు డ్రగ్స్, గంజాయికు ఎడిక్ట్ అయినట్లు గుర్తించిన సీక్రెట్ గా పోలీస్ వారికి సమాచారం అందిస్తే వారిని కౌన్సిలింగ్ కు పంపడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

## కర్ణాటకలో ముదరిన హిజాబ్ లొల్లి

బెంగళూరు,ఫిబ్రవరి8: కర్ణాటకలో హిజాబ్ లొల్లి చినుకు చినుకు గాలివాన అన్నట్లుగా మారింది. నెలరోజుల క్రితం ఉడిపి జిల్లాలోని ప్రారంభమైన ఈ వివాదం ఇప్పుడు మరికొన్ని జిల్లాలకు విస్తరించింది. పలు స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులు హిందూ, ముస్లిం వర్గాలుగా విడిపోయి గొడవలకు దిగుతున్నారు. దాంతో పరిస్థితిని అదుపులో పెట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. మూడు రోజుల పాటు స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. అదేవిధంగా హిజాబ్ వివాదంపై హైకోర్టు తీర్పు వెలువడే వరకు విద్యార్థులు సంయమనం పాటించాలని బొమ్మై కోరారు. కాగా, ఓ వర్గం విద్యార్థినులు హిజాబ్ ధరించి కాలేజీలకు రావడం వివాదానికి కారణమైంది. అందుకు నిరసనగా మరో వర్గం విద్యార్థులు కాషాయం కండువాలు కప్పుకుని కాలేజీలకు హాజరవడం మొదలుపెట్టారు. ఇది క్రమంగా ఇతర స్కూళ్లు, కాలేజీలకు పాకింది. దాంతో గొడవలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులంతా తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని ఆదేశాలు జారీచేసింది. అన్ని విద్యాసంస్థలకు ఈ నిబంధన వర్తిస్తుందని తెలిపింది. అయినా పరిస్థితి సద్దుమణగలేదు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల స్కూళ్లు, కాలేజీల్లో గొడవలు జరిగాయి. ఇవాళ మాండ్యాలో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. హిజాబ్ ధరించి వచ్చిన ఓ విద్యార్థినిని మరో వర్గం విద్యార్థులు అడ్డుకోవడంతో.. అందుకు ప్రతిగా ఆ విద్యార్థిని నినాదాలు చేశారు. దాంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించాల్సి వచ్చింది.

## జిల్లాల్లో జిల్లా జడ్జీ కోర్టులు

**ఇక ప్రజలకు సత్వర న్యాయం లక్ష్యంగా కోర్టులు**
**కొత్త జిల్లా కేంద్రాల్లో ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం**

హైదరాబాద్,ఫిబ్రవరి8: త్వరలోనే కొత్త జిల్లాల్లో జిల్లా జడ్జీ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. కొత్త జిల్లా కోర్టుల ఏర్పాటుతో బాధితులకు తక్కువ సమయంలో న్యాయం అందించేందుకు వీలు కలుగనుంది. దీనిపై న్యాయ



శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, న్యాయ శాఖ కార్యదర్శి సంతోష్ రెడ్డి మంగళవారం అరణ్య భవన్‌లో సమీక్ష నిర్వహించారు. అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలు, బాధితులకు సత్వరమే న్యాయం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. కొత్త జిల్లాల్లో జిల్లా జడ్జీ కోర్టులను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర హైకోర్టు త్వరలోనే నిర్ణయం తీసుకోనుంది. కొత్తగా ఏర్పడిన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మినహా మిగిలిన అన్ని కొత్త జిల్లాల్లో ఇప్పటికే అదనపు జిల్లా జడ్జీ కోర్టులు ఉన్నాయి. సీఎం కేసీఆర్, రాష్ట్ర హైకోర్టు ఇదివరకు తీసుకున్న నిర్ణయం మేరకు కొత్త జిల్లా కేంద్రాల్లో జిల్లా కోర్టుల ఏర్పాటు పక్రియ పురోగతిపై ఈ సమావేశంలో సమీక్షించారు. ఆయా కొత్త జిల్లా కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న అదనపు జిల్లా కోర్టుల ప్రాంగణంలోనే కొత్తగా జిల్లా కోర్టులు ఏర్పడనున్నాయి. ఉమ్మడి జిల్లా కోర్టులో ఉన్న కేసులన్నింటిని ఆయా జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు కానున్న జిల్లా కోర్టులకు.. ఆయా జిల్లాల పరిధిలోని కేసులను బదిలీ చేయనున్నారు. వివిధ అంశాలపై కోర్టులను ఆశ్రయించే వారికి సకాలంలో న్యాయం అందించేందుకు కొత్తగా ఏర్పాటు కానున్న జిల్లా కోర్టులు దోహదం చేయనున్నాయి.

## నాలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు

**ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు**
**అధికారులతో సమీక్షించిన మంత్రి కేటీఆర్**

హైదరాబాద్,ఫిబ్రవరి8:రానున్న వర్షాకాలంలో నాలాల వద్ద తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయాలని మంత్రి కెటిఆర్ అధికారులను ఆదేశించారు. నాలాలకు సంబంధించిన విషయంలో నాలా సేఫ్టీ ఆడిట్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, ఆ తర్వాత ఎక్కడెక్కడ నాలాలను బలోపేతం, అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందో గుర్తించి.. సంబంధిత పనులు పూర్తి చేయాలని సూచించారు. స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి కేటీఆర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిసారి అనేక చర్యలు తీసుకుంటున్నా.. దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన చెందారు. ఈ సారి అలాంటి సంఘటను జరుగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నాలాలకు ఫెన్సింగ్ వేయడంతో పాటు ఇతర రక్షణ చర్యలు తీసుకునేందుకు ఈ సారి సరిపడా సమయం ఉందని, ఈ నేపథ్యంలో సంబంధిత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఒక వేళ భవిష్యత్‌లో నాలాలపైన దురదృష్టకర సంఘటనలు, ప్రమాదాలు జరిగితే ఉన్నతాధికారులను ఇందుకు బాధ్యులను చేస్తామని మంత్రి హెచ్చరించారు.
జోనల్ కమిషనర్ నుంచి మొదలుకొని కిందిస్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ నాలాలపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. నాలాల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పురోగతిని ప్రతివారం సమీక్షించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్‌కు మంత్రి సూచించారు. మేయర్ నగరవ్యాప్తంగా పర్యటించి కార్యక్రమ పనులను పర్యవేక్షించాలని సూచించారు. కేవలం జీహెచ్‌ఎంసీ పరిధిలోని కాకుండా నగర పరిసర ప్రాంతాల్లో ఉన్న పురపాలికల్లో ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా స్థానిక మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సీడీఎంఏ సత్యనారాయణను కేటీఆర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని ప్రతి మేజర్ కార్పొరేషన్లలోనూ నాలాల వద్ద రక్షణ చర్యలు తీసుకునేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

## జర్నలిస్ట్ అక్రిడేషన్లు మరింత కఠినతరం

నిబంధనలు విడుదల చేసిన పీఐబీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8: దేశ భద్రత, సమగ్రతకు భంగం కలిగేలా వ్యవహరిస్తే జర్నలిస్టుల అక్రిడేషన్లను తొలగించనున్నారు. ఈ మేరకు దేశ భద్రత, సమగ్రత, సార్వభౌమాధికారం, పరువుకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తే పాత్రికేయులు తమ అక్రిడేషన్లను కోల్పోవాల్సి వస్తుందని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ హెచ్చరించింది. దేశ సమగ్రత, సెక్యూరిటీతోపాటు విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలు, కోర్టు ధిక్కారం వంటి కొన్ని కీలక అంశాల్లో పలు కొత్త నిబంధనలు తీసుకొచ్చామని.. వీటిని విలేకరులు పాటించాల్సిందేనని పీఐబీ స్పష్టం చేసింది. దేశం మొత్తం మీద 2,400 మంది జర్నలిస్టులకు పీఐబీ అక్రిడేషన్ ఉంది. పీఐబీ కొత్త నిబంధనలన్నీ వీరికి వర్తించనున్నాయి. ఈ ఏజెన్సీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోకి వస్తుంది. నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినట్లు తేలితే ఆ జర్నలిస్టుల అక్రిడేషన్ తొలగిస్తారు. ఇకపై అక్రిడేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా పీఐబీ తీవ్రంగా పరిగణించనుంది. అలాంటి వారి అక్రిడేషన్ ను వెంటనే తొలగిస్తామని ఏజెన్సీ వార్నింగ్ ఇచ్చింది.

# తెలంగాణపై అక్కసు

మొదటిపేజీ తరువాయి..

తీవ్రంగా స్పందించారు. ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ప్రధాని మోడీకి నచ్చట్లేదని విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణపై ఆయన అక్కసు ఇంకా పెరుగుతోందన్నారు. భద్రాచలంలోని ఏడు మండలాలను పవర్ ప్లాంట్‌ను ఆంధ్రాలో కలిపింది మోదీనే అని దుయ్యబట్టారు. ఇవాళ తెలంగాణ ఏర్పాటుపై అక్కసు వెళ్లగక్కుతున్నారు.. నాటీ బీజేపీ ప్రభుత్వం 2004 లోనే తెలంగాణ ఇచ్చి ఉంటే ఇన్ని బలిదానాలు జరిగి ఉండేవా?' అని ప్రశ్నించారు. వందలాది ప్రాణాలు పోవడానికి కాంగ్రెస్, బీజేపీలే కారణం అని నిప్పులు చెరిగారు. బీజేపీ నాయకులు ఎరువుల ధరలను పెంచడమే కాకుండా.. వ్యవసాయ బావుల వద్ద కరెంటు



మిటర్లను బిగించాలని చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ గొంతులో ప్రాణం ఉండగా వ్యవసాయ బావుల వద్ద కరెంట్ మిటర్ లను బిగించనీయమన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి వివక్ష ప్రదర్శించారని విమర్శించారు. తెలంగాణలో ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా కల్పించకపోవడం వివక్షకు నిదర్శనం కాదా అన్నారు. ఇప్పటివరకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే అని పేర్కొన్నారు. కరెంట్ మిటర్లు పెడితేనే అంటూ మెలికలు పెడుఉతన్న కేంద్రం తీరును తప్పుపట్టారు. ఇక దళితులు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని తీసుకువచ్చారని హరీష్ రావు పేర్కొన్నారు. దళితులు ఆగమాగం కాకుండా మంచి యూనిట్‌ను ఎంచుకుని ముందుకు సాగాలని మంత్రి సూచించారు. ఆ తరువాత సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ నూతన కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో కలిసి ప్రారంభించారు మంత్రి హరిష్ రావు. అనంతరం పక్కనే ఉన్న మైదానంలో సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని టీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో మంత్రి పాల్గొన్నారు. ఆ తరువాత వైద్య విధాన పరిషత్‌లో కలవనున్న హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య అధికారులతో కలిసి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇప్పటివరకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒకటే అని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ నూతన కార్యాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. హుస్నాబాద్ లో రూ.1.71 కోట్ల రూపాయలతో విద్యుత్ డీఈ కార్యాలయం ప్రారంభం చేసుకున్నాం. హుస్నాబాద్ పరిసర ప్రాంత ప్రజలు గతంలో కరీంనగర్, సిద్దిపేట వెళ్లే పరిస్థితి ఉండేదని, సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఇక నుంచి ఏలాంటి విద్యుత్ సమస్య పనులకు హుస్నాబాద్ లోనే చేసుకునే వెసులుబాటు కలిగింది. డీఈ అధికారి పోస్టు మంజూరుతో పాటు నూతన భవన ప్రారంభం చేసుకున్నాం. అలాగే హుస్నాబాద్ నాగ సముద్రాల వద్ద 220/132 కేవీ సబ్ స్టేషన్ గతంలో మంజూరు చేసుకున్నామని, పనులు పూర్తి కావొచ్చాయని, రూ.50 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ ను మార్చి 31వతేది లోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ట్రాన్స్ కో సీఎండీ ప్రభాకర్ రావు, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డిలకు మంత్రి ఆదేశించారు. అదే విధంగా నూతనంగా నిర్మిస్తున్న రామవరం, సీసీ పల్లి సబ్ స్టేషన్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. రామవరం సబ్ స్టేషన్ మార్చి 31లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్జడెట్లో రైతులకు ఏమైనా మేలు చేస్తుందోనని ఎదురు చూస్తే.. కేంద్రం వైఖరి రైతులపై భారం వేయడం తప్ప, రైతులకు మేలు చేసిందేమీ లేదు. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతీ సంవత్సరం రాష్ట్ర జీఎస్ డీపీలో 4 శాతం అప్పు రూపేణా తీసుకునే అనుమతి, అవకాశం ఉండేదని, కానీ ఈ సారి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 3.5 శాతం రాష్ట్రాలకు నేరుగా ఇస్తామని, మరో ఒక అర శాతానికి విద్యుత్ సంస్కరణలు తేవాలని నిబంధనలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.
విద్యుత్తు చట్టంలో సవరణల పేరుతో బాయిలకాడ విద్యుత్ మిటర్లు పెట్టాలని, విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రయివేటు పరం చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ విధానమని కేంద్రం పై మంత్రి హరీశ్ విమర్శలు చేశారు. నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకూ బాయిలకాడ మిటర్లు పెట్టనని కెసిఆర్ తెగేసి చెప్పారని అన్నారు. మిటర్లు పెడితే అరశాతం 5 వేల కోట్లు మన రాష్ట్రానికి రానట్లేనని, దీంతో తెలంగాణకు 5 వేల కోట్ల కోత పడినట్లేనని ఆర్థిక మంత్రి హరీశ్ వెల్లడించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎవరికీ ఏమీ ఇచ్చింది లేదని, ఇచ్చే దాంట్లోనే కోతలు పెడుతున్నది. ఎందుకు ఈ నిబంధనలంటూ.. మా రాష్ట్ర ప్రభుత్వ విధానంలో మా రాష్ట్ర ప్రజలకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు బాయిలకాడ, బోర్లకాడ ఇస్తున్నట్లు, గత ఏడేండ్లుగా అందిస్తున్నట్లు, ఇందుకోసం యేటా 12 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని., కానీ కేంద్ర బీజేపీ విద్యుత్తు సంస్కరణలు తేవాలని రాష్ట్రాలమెడలపై కత్తి పెడుతున్నదని మండిపడ్డారు.
ఒకప్పుడు 400 రూపాయలు గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ నేరుగా బ్యాంకులో వేస్తామని, కేవలం యేడాది ఇచ్చి యేటా 6 సార్లు 2400 వరకూ ఇచ్చినట్లే ఇచ్చి, ఇవాళ 40 రూపాయలకు బీజేపీ దిగజారిందని విమర్శించారు. విద్యుత్ పంపిణీని ప్రయివేటు పరం చేయడమేనంటూ.. రైతులకు మిటర్లు పెట్టడమే బీజేపీ విధానమని మంత్రి హరీశ్ వెల్లడి ఎఫ్ సీఐకి సైతం కోత పెట్టినట్లు, రైతులు పండించిన ధాన్యం సేకరించే సబ్సిడీలో దాదాపు 40 వేల కోట్ల రూపాయలు కోత పెట్టినట్లు చెప్పారు. కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనని చెప్పకనే కేంద్రం చెబుతున్నదని కేంద్ర బీజేపీపై మండిపడ్డారు. రైతులకు ఇచ్చే అన్నీ సబ్సిడీలు తగ్గించి రైతులకు భద్రత లేకుండా చేసిందని కేంద్ర బీజేపీ తీరుపై మండిపడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు పెంచినట్లు వాపోయారు. ఉత్తర భారత దేశంలో యూరియా, డీఏపీ ఎక్కువ వాడకం, దక్షిణ భారతదేశంలో కాంప్లెక్స్ ఎరువుల వాడకం ఎక్కువగా ఉంటుందని.., ఉత్తర దేశంలో యూరియా, డీఏపీ ధరలు పెంపు జోలికి పోకుండా, దక్షిణ భారతదేశంలో కాంప్లెక్స్ ఎరువులకు ధరలు పెంపు చేశారని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల్లో లబ్ధి పొందేలా.. ఉత్తర దేశానికి ఒకనీతి, దక్షిణ దేశానికి ఒకనీతి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ తీరుపై మంత్రి హరీశ్ విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పై ఎంత వివక్ష చూపుతుందో.. తెలిసేందుకు కేవలం ఇదొక ఉదాహరణ అన్నారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికలు పూర్తికాగానే డీజీల్, పెట్రోల్ ధరలు పెంపు చేస్తారని..అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్థిక విధానాలు అవలంభించడం ద్వారా కేంద్రం ఆదుకోకపోయినా.. వివక్ష చూపినా అభివృద్ధిలో తెలంగాణ ముందంజలో ఉన్నదని అన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని, ఏమీ చేయకుండానే బీజేపీ సోషల్ మీడియా ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ప్రతీ యేటా పెట్టుబడి సాయం కింద రైతుబంధు, అలాగే రైతుభీమా.. ఇలా దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇస్తున్నారా.. అంటూ చెప్పుకొచ్చారు. బట్టేబాజ్, జూటే బాజ్ పార్టీ బీజేపీ అని, గ్రామ క్షేత్రస్థాయిలో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు యువత నిజాన్ని, వాస్తవాన్ని గ్రహించి బీజేపీ చేసే గోబెల్స్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రైతును కాపాడే ప్రయత్నం చేస్తే., బీజేపీ ప్రభుత్వం రైతును ముంచే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం సిలిండర్లు, ఎరువులు ఇతరత్రాలపై సబ్సిడీ పేరిట కోతలు, వాతలు తప్ప కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు చేసిందేమీ లేదని, టీఆర్ఎస్ పార్టీ నాయకులుగా ఈ విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని పార్టీ శ్రేణులకు మంత్రి హరీశ్ రావు పిలుపునిచ్చారు.

## వృద్ధుడికి రక్తం అందించిన రెడ్‌క్రాస్

కామారెడ్డి,ఫిబ్రవరి8: కామారెడడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో మాచారెడ్డి చెందిన బుచ్చయ్య (60) అనే వృద్ధునికి ఆపరేషన్ నిమిత్తమై ఏ పాజిటివ్ రక్తం ఇచ్చి జూనియర్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు ఆదుకున్నారు. రక్తం లభించకపోవడంతో వారి బంధువులను సంప్రదించడంతో సరంపల్లి గ్రామానికి చెందిన రాజు సహకారంతో సకాలంలో రక్తాన్ని అందజేసే ప్రాణాలను కాపాడడం జరిగింది అన్నారు. 2007లో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని స్ఫూర్తిగా తీసుకొని కామారెడ్డి జిల్లాలో చాలామంది రక్తదాతల సమూహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా రక్తాన్ని అందజేయడానికి కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ తరఫున, జిల్లా రక్తదాతల సమూహ తరఫున ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. రక్తదానం చేయాలనుకునేవారు 9492874006 నెంబర్ కి సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ చందన్,దేవేందర్, రాజు,మొదలగువారు పాల్గొనడం జరిగింది.



## తాటిచెట్టుపై నుండి పడి గీతాకార్మికుడి మృతి

**హసన్ పర్తి ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** తాటి చెట్టుపై నుంచి జారిపడి ఓ గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మడిపల్లి గ్రామానికి చెందిన పాటి అనిల్ గౌడ్ ఎప్పటిలాగే కల్లు గీచేందుకు తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారడంతో అనిల్ కిందపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అనిల్ తండ్రి మొగిలి కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోని కన్నీరు మున్నీరయ్యారు.

## పట్టణాభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**కోరుట్ల టౌన్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** పట్టణాభివృద్ధి పనుల్లో మున్సిపల్ యంత్రాంగం వేగం పెంచి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుట్ల బిజెపి నాయకులు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ... పట్టణంలో అతి పెద్ద సమస్యగా ఉన్న రోడ్డు విస్తరణ మరమ్మతుల పనులు పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ప్రధాన సమస్యగా ఉన్న కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వంద పడకలు ఏర్పాటు చేయాలని కోరారు.



అర్హులైన లబ్ధదారులకు వెంటనే డబుల్ బెడ్రూమ్ ఇళ్లను, పెన్షన్లు మంజూరు చేయాలని, మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేసి రోడ్డు మరమ్మతులు చేపట్టి పట్టణాభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కోరారు. పట్టణాభ్రుద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ ముట్టడి చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 22 వార్డ్ కౌన్సిలర్ మాడవేణి నరేష్,బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు గాంధే నవీన్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి శివారులో చైన్ స్నాచింగ్

**చిగురుమామిడి ఫిబ్రవరి 8 (ప్రజామంటలు):** సోమవారం రాత్రి దాదాపు 7.30 సమయంలో హుస్నాబాద్ బస్ డిపోలో కండక్టర్ గా పనిచేసే దుద్దేనపల్లి గ్రామానికి యాలం సృజన అనునామే హుస్నాబాద్ లో డ్యూటీ అనంతరం తన జూపిటర్ స్కూటీ పైన దుద్దేనపల్లికి వెళ్తుండగా బొమ్మనపల్లి శివారులోని రహదారి



పైన గుర్తు తెలియని వ్యక్తి వెనుక వైపు నుండి వచ్చి పెట్రోల్ అయిపోయిందని, ఆమెని ఆపి తన మెడలోని బంగారు పుస్తెల తాడు లాక్కొని దుద్దేనపల్లి వైపు పారిపోయాడు. సృజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దాస సుధాకర్ తెలిపారు.

## భక్తులకు ఎలాంటి లోటు రాకుండా చర్యలు తీసుకోవాలి

### - మంత్రి గంగుల

**కరీంనగర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** కరీంనగర్ శివారు రేకుర్తి లో జరగనున్న సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.... సమ్మక్క



జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టామన్నారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ సుధ గోని మాధవి, కృష్ణ కుమార్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్ మరియు డివిజన్ ప్రజలు, కార్యకర్తలు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ముక్కెర క్యాలెండర్స్ ఆవిష్కరణ

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జనగామ మండలంలోని పెంబర్తి, ఎల్లంల, సిద్ధెంకి, పెదరాంచర్ల, ఓబుల్ కేశ్వాపూరం గ్రామాలలో సామాజిక సేవాకర్త, బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు నూతన క్యాలెండర్ లను ప్రతి ఇంటింటికి ముక్కెర సోదరులు మంగళవారం దబ్బకుంటపల్లి గ్రామ సర్పంచ్ ముక్కెర కరుణాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనగామ మండల అధ్యక్షులు బండారి తిరుపతి యాదవ్, మండల ఉపాధ్యక్షుడు తిరుమలేష్, మండల కార్యదర్శిలు బెజ్జ రమేష్, గుండా రాజు, మాచర్ల సిద్ధులు, బోల్ల సిద్ధులు, ఉప్పలయ్య, బూత్ అధ్యక్షులు బండ మల్లిఖార్జున్,బూత్ కార్యదర్శి శ్రీను, తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### హుండాయ్, కియా కంపెనీలు

# బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**కరీంనగర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** హుండాయ్, కియా మోటార్స్ కంపెనీ అధికారిక సోషల్ మీడియా వేదికలపై పాకిస్తాన్ కు మద్దతుగా కాశ్మీర్ స్వాతంత్ర పోరాటానికి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటనలు చేయడాన్ని రాష్ట్రీయ హిందూ సేన కరీంనగర్ జిల్లా పక్షాన తీవ్రంగా




ఖండిస్తున్నామని, వెంటనే ఆ కంపెనీలు భారతీయులం దరికీ క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర హిందూ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా అధ్యక్షుడు బొంతల కళ్యాణ్ చంద్ర డిమాండ్ చేశారు. కియా, హుండాయ్ మోటార్స్ కంపెనీల భారత దేశ వ్యతిరేక విధానాన్ని నిర సిస్తూ రాష్ట్రీయ హిందూ సేన ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్లోని ఆయా కంపెనీ షోరూమ్ ల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయా కంపెనీల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ హిందూ సేన నేతలు గంగిశెట్టి రాజు, బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ భారతదేశ అవిభాజ్య అంతర్భాగమైనటు వంటి కాశ్మీర్ లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద మూకలు గత 8 దశాబ్దాలుగా మారణకాండ సాగిస్తూ అక్కడ నివసిస్తున్న హిందువులపై అత్యంత పాశవిక దాడులు చేస్తూ అరాచకం సృష్టించారని,అందుకే కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370 ఎత్తివేసి కాశ్మీర్లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు చేపట్టిందన్నారు. ఇలాంటి నేపథ్యంలో భారతదేశంలో లక్షల కోట్ల వ్యాపారం నిర్వహిస్తూ వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న కియా, హుండాయ్ మోటర్ కంపెనీలు పాకిస్థాన్లో వ్యాపార అభివృద్ధి కోసం కాశ్మీర్కు స్వతంత్రం ఇవ్వండి అని, దిగజారుడు వ్యాఖ్యలు, ప్రకటనలు చేయడాన్ని రాష్ట్రీయ హిందూ సేన పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించేవిగా, భారత దేశ సమగ్రతను దెబ్బ తీసే విధంగా ఆ కంపెనీల ప్రకటనలు ఉన్నాయని , భారతదేశంలో వ్యాపారం నిర్వహిస్తున్న ఇలాంటి మోటారు సంస్థలు ఇలా వ్యవహరించడాన్ని భారతీయ పౌరులు జీర్ణించుకునే పరిస్థితిలో లేరన్నారు. హుండాయ్, కియా మోటార్స్ కంపెనీ తక్షణమే వారి ప్రకటనపై భారతీయులందరికీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ,సోషల్ మీడియా వేదికల నుండి ఆ ప్రకటనను తొలగించాలని రాష్ట్రీయ హిందూ సేన జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో కియా మోటార్స్ కంపెనీ ఉత్పత్తులను బహిష్కరించడమే కాకుండా కంపెనీ యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు కూడా చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ హిందూ సేన బాధ్యులు జక్కు రాజు, వాసు, తోట అనిల్, స్వాతి రెడ్డి, అప్పల శ్రీనివాస్, మధు, శ్రీకాంత్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర వేల్%శీ%ధర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయ భవన ప్రారంభోత్సవం

### ఏర్పాట్లు ఘనంగా చేపట్టాలి

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన ప్రారంభోత్సవం ఏర్పాట్లు ఘనంగా చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకరరావు, రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు.



మంగళవారం జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయ ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంత్రులు కలెక్టర్ శివలింగయ్య తో కలిసి సందర్శించి పరిశీలించారు. పూజగది, సమావేశ మందిరం, భోజనాల ఏర్పాట్లు చేసే గదులను, మీటింగ్ హాల్లో జిల్లా వైభవాన్ని తలపింప జేసే ఫోటోలు, అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల ఫోటోలను మంత్రులు సందర్శించి పరిశీలిం చారు. కలెక్టర్ కార్యాలయంను అద్దంలా ఉంచాలని, పచ్చదనం ఉట్టిపడేలా పూలమొక్కలు ఏర్పాటు చేయించా లన్నారు. కార్యాలయ గోడలు అద్దాలు, గ్రౌండ్ ఫ్లోరింగ్ లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ, ఏర్పాటు చేసిన మొక్కలకు పచ్చదనం ఉట్టిపడేలా నీళ్లు చల్లిస్తూ ఈ నెల 11వ తేది ఉదయం 11:00 గంటలకు ప్రారంభోత్సవ మునకు సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసే అతిథులను సాదరంగా ఆహ్వానించాలన్నారు. అతిథులకు భోజన వసతి ప్రణాళికాపరంగా చేపట్టాలన్నారు. భవన నిర్మాణ ముఖద్వారం ప్రధాన రహదారి వైపు ఉండడంతో రంగులు వేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యాలయాన్ని పరిశీలిస్తూ ప్రోటోకాల్ పాటించాలన్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అధికారులు తయారు చేయిస్తున్న వంటకాలను, ఏర్పాట్లను మంత్రులు అడిగి తెలుసుకు న్నారు. అధికారులకు వంటకాల తయారీపై సలహాలు సూచనలు ఇచ్చారు. మొక్కలను నాటింప చేసేందుకు సిద్ధం చేసుకోవాలన్నారు. మంత్రి వెంట అదనపు కలెక్టర్ లు అబ్దుల్ హమీద్, భాస్కర్, జడ్పి సి.ఈ.ఓ. విజయలక్ష్మి, డి.ఆర్.డి.ఏ. పీడీ రాంరెడ్డి, సి.పి.ఓ. ఇస్మాయిల్, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు మధు మోహన్, కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, విద్యాధికారి రాము, డి.సి.హెచ్.ఎస్. సుగుణాకర్ రాజు, పశుసంవర్ధక అధికారి నర్సయ్య, బిసి కార్పొరేషన్ ఈ.డి. రవీందర్, పౌరసరఫరాల అధికారి రోజా రాణి, జనగాం తాసిల్దార్ రవీందర్, స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ పగిడి పాటి సుధ, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - సీఐటీయూ

**కరీంనగర్ రూరల్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** చొప్ప దండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పవర్ లుమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యు. శ్రీనువాష్, ఉపాధ్యక్షులు బండారి శేఖర్, పవర్ లుమ్ నాయకులతో కలిసి వారికుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన జౌళి శాఖ ఏడి సంపత్ గారికి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పవర్ లుమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ గారు మాట్లాడుతూ చేనేత కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోవద్దని వేడుకున్నాడు. కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం చేనేత, పవన్ లూమ్ కార్మిక కుటుంబాలకు ఉపాధి కల్పించడంలో, పనికి తగ్గ వేతనం కల్పించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కట్నపల్లిలో జరిగిన సంఘటన చాలా విచారకర మైనదని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబపోషన బారమై ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు.



ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నామని చేనేతలు ఆత్మహత్యలు లేని తెలంగాణ ఉండాలని అందుకు తగ్గట్లు నివారణ చర్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. ఒక్కక్క మృతునికి 5 లక్షల ఎక్షిగ్రెసియా ఇవ్వాలి. బ్యాంక్ లో ఉన్న అప్పులు మాఫి చేయాలి. బంగారం లోన్ లు మాపి చేసి బంగారం ఇవ్వాలని. కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యు శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు బండారి శేఖర్, మాజీ ఎంపీటీసీ రామన్న, పవర్ లుమ్ నాయకులు నాగభూషణం, కృష్ణ హరి, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల, రాయికల్ మునిసిపాలిటీల అభివృద్ధి పనులపై మంత్రి కేటీఆర్ సమీక్ష

**పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ రమణ, మున్సిపల్ చైర్మన్లు.**

**హైదరాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జగిత్యాల, రాయికల్ మునిసిపాలిటీలు ఏర్పడి రెండేళ్లు గడిచిన సందర్భంగా రెండేళ్లలో సాధించిన అభివృద్ధిపై హైదరా బాద్లోని మంత్రి కార్యాలయంలో సమీక్ష నిర్వహించగా పలు అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా మిషన్



భగీరథ పనులతో ధ్వంసమైన రహదారి సీసీ మరమ్మ త్తులకు అదనపు నిధుల మంజూరు చేయాలని, 10 కిమీ అదనంగా మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు నిధుల మంజూరు గురించి కోరగా సానుకూలంగా స్పందించారు. టీయూఎఫ్.ఐ.డి.సి. నిధులు జగిత్యాల పట్టణ 18 కోట్లు, రాయికల్ 12 కోట్ల మిగులు నిధుల పనులకు అనుమతి ఇచ్చారు. జగిత్యాల, రాయికల్ పురపాలక కార్యాలయాల నూతన భవన నిర్మాణానికి అనుమతుల సైతం మంజూరు చేశారు. నూకపల్లిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 4520డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రోడ్లు, లైట్స్, వాటర్ సప్లయ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధుల కేటాయింపు పై కోరగా సుముఖత వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ 2 ఎకరాల స్థలంలో బీట్ బజార్ లో ఏర్పాటుపై అంగీకారం తెలిపారు. జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్ ను మార్చి చివరి లోపు పూర్తిగా రివిజన్ చేయాలని అధికారులను ఆదేశించారు. జగిత్యాల, రాయికల్ పట్టణంలో మొక్కల పెంపకం, పట్టణ సుందరీకరణ పై అధిక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం జగిత్యాల, రాయికల్ పురపాలక సంఘం భాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అభివృద్ధి పనుల పై పుస్తకాన్ని ఆవిష్కరించిన ఐటి, పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, సిడిఎంఎ సత్యనారాయణ, కలెక్టర్ జి. రవి, మున్సిపల్ చైర్మన్ లు భోగ శ్రావణి ప్రవీణ్, మోర హన్మాండ్లు, ఈఎన్ సి శ్రీధర్, డిటీసిపి విద్యాధర్, వైస్ చైర్మన్ లు గోలి శ్రీనివాస్, గండ్ర రమాదేవి, మున్సిపల్ కమిషనర్ లు స్వరూప రాణి, శ్రీనివాస్ గౌడ్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.



కరీంనగర్ పట్టణంలో శ్రీ కరుణ స్లమ్ సమైక్య భగత్ నగర్ వారికి 20 లక్షల 50 వేల చెక్కు అందజేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, పాల్గొన్న మహిళా సంఘాలు



కరీంనగర్ పట్టణం 12వ డివిజన్ (శాంతి నగర్) లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించి, స్వాగత తోరణానికి భూమి పూజ చేసిన బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ తోట రాములు, కాలనీవాసులు



కరీంనగర్ పట్టణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు

## వనదేవతల అభివృద్ధి పనులకు నిధులు విడుదల

**స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** మండలం లోని ఇప్పగుడెం మరియు జిట్టెగుడెం సమ్మక్క - సారలమ్మ జాతర అభివృద్ధికి నిధులు మంజూరు జనగామ జెడ్పీ చైర్మన్ %డ% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి



హన్మకొండలోని జెడ్పీ చైర్మన్ నివాసంలో స్టేషన్ ఘణపూర్ మండలంలోని ఇప్పగుడెం మరియు జిట్టెగుడెం గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క - సారలమ్మ జాతర అభివృద్ధి కోసం (ఇప్పగుడెం రూ 14.97 లక్షలు) మరియు (జిట్టెగుడెం రూ.4.90 లక్షల) నిధులు మంజూరు పత్రాన్ని (ప్రొసీడింగ్ కాపీ) అందజేసిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %డ% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘణపూర్ జెడ్పీటీసీ మారపాక రవి, టిఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి, తోట వేణు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం...

**తిమ్మాపూర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం. లోక్ సభ మరియు రాజ్యసభ లో



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ అలుగునూర్ చౌరస్తాలో దహనం చేసిన తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## నూతన పోచమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

**బుగ్గారం ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ నూతన ఆలయ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గాన్ని బుగ్గారం గ్రామ సర్పంచ్ మూల సుమలత-శ్రీనివాస్ వైస్ ఎంపీపీ సుచెందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఆలయ కమిటీ



చైర్మన్ గా దశర్తి తిరుపతి, ఉపాధ్యక్షులు కేలేటి పోచరాజు,కప్పల బుమన్న, క్యాషియర్: పెద్దనవేని శంకర్, బారతపు శేఖర్ ప్రధాన కార్యదర్శి: నక్క శంకర్, కార్యదర్శి: సీకిరి అంజన్న, పోగుల తిరుపతి.. ప్రచార కార్యదర్శి పొన్నం రాజబాబు, నూర నరేష్, నన్నే విజయలక్ష్మి ఎన్నికైయ్యారు. ఇట్టి కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్ వార్డు సభ్యులు రామకృష్ణ పొన్నం శంకర్ నక్క జితేందర్ కప్పల మల్లేష్ వివిధ కుల సంఘాల పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అన్ని వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కావాలి

**కరీంనగర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** అన్ని వర్గాలకు రాజకీయ ప్రాధన్యత కావాలని, పేదలకు రాజ్యాధికారం రావాలని అందు కోసం యువత అంకిత భావంతో పనిచేయాలని డా పి. వినయ్ కుమార్గారు పిలుపు నిచ్చారు. ఈ రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ జక్కని సంజయ్ కుమార్ అధ్వర్యంలో యువ రాజకీయ చైతన్య సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. పి. వినయ్ కుమార్ హాజరై మాట్లాడారు. అన్ని వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించినపుడు విద్యా, వైద్యం, వ్యవసాయం, యువత, మహిళలు అభివృద్ధి చెందుతారని తద్వారా దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు, యువత దేశాభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు ముక్తిష్వర్, శశి, ప్రజా సంఘాల నాయకులు గొల్ల కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజే రమేష్ యాదవ్, బహుజన కార్మిక సంఘం వ్యవస్థాపకులు కన్నం లక్ష్మణ్, పద్మశాలి సంఘం నాయకులు అడిచర్ల శ్రీనివాస్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి చంద్రయ్య, యంఆర్పిఎస్ నాయకులు దండు అంజయ్య, మైనార్టీ నాయకులు సయ్యద్ రజాక్, బీసీ సంఘాల నాయకులు ఎర్ర బాలకృష్ణ, శ్రీనివాస చారి, బొంగోని శ్రావణ్, పొత్తూరి శేఖర్, కాల్వ అజయ్ కుమార్, అజయ్, మొరే రవి, లెంకాలపల్లి అనిల్, దుబాసి ప్రణీత్, రంజిత్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీ.శే. లతా మంగేష్కర్ సంస్మరణ సభ

**జన్నారం ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ బస్టాండ్ ఏరియా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద లతా మంగేష్కర్ సంతాప సభ ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు లింగంపెల్లి రాజలింగం మాట్లాడుతూ లతా మంగేష్కర్ ప్రపంచ



వ్యాప్తంగా గొప్ప పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి ఆమె 36 దేశాల్లో 50 వేలకు పైగా పాటలు 36 భాషల్లో పాడి జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందినారు అన్నారు. ఈ కార్యక్రమం లో పొనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఎంపీటీసీ గుండవరపు హరిణి-మధుసూదన్ రావు, బీజేపీ మండల అధ్యక్షులు గోలి చందు, కొండపల్లి మహేష్ పాట్కూట్ ప్రశాంత్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు ఆదర్శ ఫౌండేషన్ అధ్యక్షులు లింగంపెల్లి రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా రమేష్, గౌరవ అధ్యక్షులు ఆకుల నరేష్, ఉపాధ్యక్షులు అల్లాటి రాజన్న, ప్రధాన కార్యదర్శి కొండూకూరి రాజు,క్యాషియర్ లింగంపెల్లి మనోజ్ కుమార్, ప్రచార కార్యదర్శి మామిడిపల్లి అశోక్ లు నిర్వహించడం జరిగింది.

## పాలనలో విఫలమైన తెరాస పాలకవర్గం

### గత పనులే ఇప్పుడు చేస్తు గొప్పలకు పోతున్నారు
### మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి

జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): జగిత్యాల పురపాలికపై మార్పు జరిగితే అభివృద్ధి జరుగుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని, తెరాస పాలన అవినీతిమయం అయ్యిందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు




అనుమల్ల కృష్ణ హరి అన్నారు. మంగళవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమల్ల కృష్ణహరి, బిజెపి కౌన్సిలర్ గుర్రం రాము మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనలో జగిత్యాల పట్టణ అభివృద్ధి అడుగంటిందన్నారు. ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న గత కాంగ్రెస్ పాలనకు ఫుల్ స్టాపు పెట్టిన జగిత్యాల పట్టణ ఓటర్లు తెరాస పార్టీకి పురపాలన అప్పగించారన్నారు. అధికారం దొరుకుడే పనిగా అవినీతికి తెరాస పురపాలకులు తెరలేపారన్నారు. తెలంగాణలో పూర్తి స్థాయిలో మొక్కలు పెంచాలనే లక్ష్యంతో కేంద్రం నిధులను ఇస్తుంటే జగిత్యాల లోని పురపాలకులు అవినీతి వరద పారిస్తున్నారన్నారు. గతపాలకులు పట్టనాబివృద్ధిని ఫణంగా పెట్టి అవినీతికి పాల్పడితే ప్రస్తుత మునిసిపల్ తెరాస పాలకులు ఏదీ వదలకుండా అవినీతికి పాల్పడుతున్నారని మున్సిపల్ ఫ్లోర్ లీడర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణహరి, బిజెపి కౌన్సిలర్ గుర్రం రాము ఆరోపించారు. వీరివెంట బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ బెజ్జరపు ప్రవీణ్, నాయకులు పులి శ్రీధర్ ఉన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు విద్యార్థులు కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జిల్లా గంజాయి, మత్తుపదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి మండలం దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



మంగళవారం మత్తు పదార్థాల నిర్మూలన పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. మత్తుపదార్థాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిస కావద్దని పేర్కొన్నారు. విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధిక మంది విద్యార్థులు ఉన్నారని, విద్యార్థుల సంఖ్య పెరగడానికి ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయుడు సాయిలు చేసిన కృషిని అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు సాయిలు, ఉపాధ్యాయులు సహేందర్ నాథ్, చంద్ర మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా అభివృద్ధి పట్ల ముఖ్యమంతి దృష్టి పెట్టాలి

### - సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** పోరాడి సాధించుకున్న జనగామ జిల్లాకు ఎన్నికల సందర్భంగా జనగామ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని




సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయపు తహసీల్దార్ శ్రీనివాస్ కు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లా అభివృద్ధిలో మాత్రం ఆమడదూరంలో ఉందని తెలిపారు. జిల్లా అభివృద్ధి పట్ల రాష్ట్రప్రభుత్వం జిల్లాకు చెందిన అధికారపార్టీ మంత్రి, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా జనగామ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని మాట యిచ్చి మోసం చేశారని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. జిల్లాలో కామోజీ టెక్స్ టైల్స్ పార్క్, జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్, ఇఎస్ఐ హాస్పిటల్, పాలకుర్తి, బమ్మెర పోతన, జఫర్ఘడ్ కోట, ఖిలాషాపుర్ సర్వాయిపాపన్న కోటతో పాటు రిజర్వాయర్లను పర్యాటక కేంద్రాలు, పట్టణ కేంద్రంలో పార్కులు, ఆటస్థలాలు, నర్సింగ్, పాల్ టెక్నీక్ కాలేజీలు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న అన్ని కేటగిరిల పోస్టులను భర్తీ చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటీస్కానింగ్, స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, ఎం.డి.అజారోద్దిన్, బి. చందు నాయక్, ఆర్. మీట్యానాయక్, పట్టణ కమిటీ సభ్యులు బిట్ల గణేష్, మంగ బీరయ్య, కళ్యాణ లింగం, నాయకులు అజ్మీరా సురేష్, గంగరబోయిన మల్లేష్ రాజ్, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్రప్రజలకు మోడీ క్షమాపణ చెప్పాలి

### టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్

**కోరుట్ల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీర్ణం చేసుకొలేక పోతున్నారని తెలంగాణా ప్రదేశ్




కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈరోజు పార్లమెంట్ లో తెలంగాణా ఏర్పాటు సమాఖ్య స్ఫూర్తి కి విరుద్ధంగా జరిగింది అని చేసిన అనుచిత వాక్యల పట్ల కృష్ణారావు మాట్లాడుతూ.... అవకాశం దొరికిన ప్రతి సారి రాష్ట్రముపైన విషం కక్కుతూనే ఉన్నారని కృష్ణారావు అన్నారు. ఈరోజు స్థానిక పత్రిక విలేకరుల తో మాట్లాడుచు 1997లో ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ లో జరిగిన బిజెపి సమావేశంలో కాకినాడ తీర్మానం పేరుతో ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అని తీర్మానం చేశారని ఆ తర్వాత కేంద్రం లో అధికారం లోకి వచ్చి రెండు రాష్ట్రాలు అనే అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టారని అంతకు ముందే తెలంగాణా ప్రాంతంలోని 41మంది కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు ప్రత్యేకతెలంగాణా రాష్ట్రము ఏర్పాటు కోసం పోరాటం ఉదృతం చేశారని కృష్ణారావు అన్నారు ఆరోజు కాకినాడ తీర్మానం మేరకు 1999లో తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేసి ఉంటె తెలంగాణా బిడ్డలు 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకొనే వార? అనిజువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు 1200 మంది తెలంగాణా బిడ్డల మరణాలకు బిజెపి కారణం కాదా అని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు. తెలంగాణా ప్రజల ఆత్మ బలిదానాలు చూసి చలించి నకాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ 2004లో కరీంనగర్ ఎన్నికల సభలో ఇచ్చిన హామీమేరకు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేశారు అని అన్నారు ఇచ్చిన మాట తప్పడానికి మాది బిజెపి పార్టీ కాదని కాంగ్రెస్ పార్టీ అని కృష్ణారావు అన్నారు. ప్రధానమంత్రి మోడీ విభజన సమయం లో పొందు పరిచిన తెలంగాణా ప్రాజెక్టు లైన బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు ఐటిఐఆర్ ప్రాజెక్టు ఖాజీపేట రైల్వే కోచ్ కర్మాగారం ఈరోజు వరకు ఎందుకు ఏర్పాటు చేయలేదో చెప్పాలని కృష్ణారావు డిమాండ్ చేశారు కేవలం కాంగ్రెస్ పార్టీ పైన బురద చల్లలని ఇలాంటి విమర్శలు చేసిన మోడీ తన స్థాయిని తానే దిగజార్చు కొంటున్నారు అని అన్నారు టీఆరెస్‌తో ఉన్న రహస్య ఒప్పందం మేరకు రాష్ట్రములో టీఆరెస్ అధికారంలో ఉండాలి కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండాలి అనే కుట్ర పూరిత ఒప్పందంలో భాగమే తెలంగాణా ఏర్పాటు పైన విషం కక్కడం అని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇప్పటి కైనా అధికారంలో ఉన్న బిజెపి టీఆరెస్ లు ప్రజల పట్ల ద్వేషం విడి అభివృద్ధి చేయాలి అని ఇచ్చిన హామీలు నిలబెట్టు కోవాలని కృష్ణారావు అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చి ఏడున్నర సంవత్సరాలలో తెలంగాణాకు ఏం చేశారో చెప్పాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు.

## అసైన్డ్ భూమి కబ్జా నేరమని అధికార పార్టీకి తెలియదా?

### కాంగ్రెస్ ఆరోపణ

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** అసైన్డ్ భూమి కబ్జా నేరమని అధికార పార్టీకి తెలియదా అని జనగామ కాంగ్రెస్ పార్టీ అరోపించింది. మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు మంగళవారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, సీనియర్ నాయకులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, ఉడుత రవి, జిల్లా మహిళ అధ్యక్షురాలు బడికే ఇందిరా, జనగామ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి మాట్లాడుతూ.... అసైన్డ్ భూమి కబ్జా చేస్తే ఆరేళ్ల జైలు శిక్ష అని చట్టం చెబుతుందని, ఈ విషయం అధికార పార్టీకి తెలియదని, అలాంటిది అధికార పార్టీ ఏకంగా 30 గుంటలు ఆక్రమించుకొని జిల్లా టీఆర్ఎస్ కార్యాలయం నిర్మించి ప్రారంభించడానికి సీఎం రావడం ఇదేనా టిఆర్ఎస్ పార్టీ నిజాయితీ అని అన్నారు. పేదవారికి 80 గజాల స్థలం ఇవ్వలేని ప్రభుత్వం, పార్టీ కార్యాలయానికి ఎకరం కేటాయించడం అది కూడా అర ఎకరం అసైన్డ్ భూమిని ఆక్రమించడం ఇదెక్కడి చట్టమని, ఇదెక్కడి న్యాయమో అని జనగామ ప్రజలు ఆలోచించాలని, సీఎం జనగామ పర్యటన నేపథ్యంలో 2018 ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మెడికల్ కాలేజ్,



పాలిటెక్నిక్, నర్సింగ్ కాలేజీల హామీ నెరవేర్చాలని, నూతన కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న భూమి ఆక్రమణకు గురై పర్మినెంట్ నిర్మాణాలు జరుగుతున్న ఎందుకు చూస్తూ ఊరుకుంటున్నారో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్ చేశారు. జనగామ జేఏసీ సీఎం రాకను నిరసిస్తూ ఈనెల 11న ఇచ్చిన జనగామ బంద్ కు మద్దతు ఇస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరు బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట కృష్ణ, బడికే కృష్ణ, లోక్కుంట్ల ప్రవీణ్, కర్రే రాజశేఖర్, మాజీద్ మీర్జా, వేముల మల్లేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, ఎండీ యాసిన్, సౌద మహేష్, ఎండీ ఆజం, సత్యనారాయణ శ్రీశైలం, అనిల్, కనక స్వామి, శ్రీను, బెజడి హరీష్, కాముని శ్రీనివాస్, జానీమియా పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు లోను కావద్దు

### ఎస్సై దాస సుధాకర్

**చిగురుమామిడి ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** యువత ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని,చెడు వ్యసనాలకు లోనుకావద్దని చిగురుమామిడి ఎస్ఐ దాస సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కరీంనగర్ నెహ్రూ యువ కేంద్రం సహకారంతో సుందరగిరి నవ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓరియంటేన్ ఆఫ్ యూత్ ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై సుధాకర్ హాజరై యువతకు దిశానిర్దేశం చేశారు. యువత క్రమశిక్షణతో కలిగిన విద్యను నేర్చుకుంటూ, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. సమాజంలో జరుగుతున్న మూఢ నమ్మకాలను, సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో యువత ముందు ఉండాలని తెలిపారు. డ్రగ్స్,గంజాయి సెల్ఫోన్లకు లోను కావద్దని,గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న పోలీసులకు ఇన్ఫర్మేషన్ అందివ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులను శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ కళాశాల ప్రిన్సిపల్ జగన్మోహన్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ వెంకట రాంబాబు, సుందరగిరి సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, సుందరగిరి ఉప సర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘాల జిల్లా నాయకులు కొంకట ప్రశాంత్, సిసి సత్యనారాయణ, యువజన సంఘాల నాయకులు రమేష్, శ్రీనివాస్, లెక్చరర్ సంపత్ కుమార్, లింగం తదితరులు పాల్గొన్నారు.







## పెళ్లి కుమార్తెకు సేవా సమితి ఆర్థిక సహాయం

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో "శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచంద సేవ సమితి" వారి ఆధ్వర్యంలో స్థానిక జగిత్యాల కు చెందిన ఆడెపు మల్లయ్య- అమృత ల పుత్రిక మానస వివాహం ఈనెల 10-02- 2022




సందర్భంగా సేవ సమితి తరపున రూ. 10,000/- రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం రోజున గీత సిల్క్ హౌజ్ అధినేత (కస్తూరి జగదీశ్వర్) కుమారుడు కస్తూరి శశి చేతుల మీదుగా నూతన వధువు కు పెళ్లి పట్టుచీర అందజేశారు. ఈ కార్యక్రమానికి సేవా సమితి కార్యనిర్వహక సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజామంటలు వార్తకు స్పందన

### గట్టు మల్లికార్జున స్వామి ఆలయ రోడ్డు
### ఎమ్మెల్సీ పల్లాకు కృతజ్ఞతలు తెలిపిన భక్తులు

**వేలేర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** వేలేర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ మండలం నారాయణగిరి క్రాస్ నుంచి వేలేరు మండలం గట్టు మల్లికార్జున స్వామి



దేవస్థానం నుంచి మల్లికుదుర్ల, వెంకటేశ్వర్లపల్లి వరకు బీటీ నిర్మాణ రోడ్డు పనులు సిసిఆర్ 2018 - 19 నిధుల నుంచి 27.08.2019 రోజున ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ప్రారంభించారు. కానీ పనులు ఆలస్యం కావడం వల్ల దేవస్థానం వచ్చే భక్తులు, రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రజామంటలు రిపోర్టర్ షరీఫ్ నవంబర్ 15, 2021 రోజున రాసిన వార్తకు స్పందించిన రాష్ట్ర రైతు బంధు అధ్యక్షులు ఎమ్మెల్సీ డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో కాంట్రాక్టర్ వెంటనే స్పందించి బిటి రోడ్డు పనులు పూర్తిచేశారు. 'ప్రజామంటలు దినపత్రిక వార్త' కు స్పందించిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి రైతులు మరియు దేవస్థానంకి వచ్చే భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.


నత్త నడకన బి.టి. రొడ్డు పనులు
- ఇబ్బంది పడుతున్న భక్తులు, రైతులు
- పట్టించుకోని అధికారులు

## బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

**హుజురాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి వద్ద దారుణం చోటుచేసుకుంది. ప్రమాదవ శాత్తు ద్విచక్రవాహనం అదుపుతప్పి ఎస్సారెస్పీ కెనాల్ లో పడి అరవింద్ అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ద్విచక్ర వాహనం అదుపు తప్పి బండ అరవింద్ (21) మృతి చెందాడు. ఘటనా స్థలికి చేరుకున్న హుజురాబాద్ పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



## భవన నిర్మాణ మార్బుల్ టైల్స్ పాలిష్

### కార్మిక సంఘ నూతన కార్యవర్గం

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** భవన నిర్మాణ మార్బుల్ టైల్స్ పాలిష్ కార్మిక సంఘం జనగామ నూతనంగా కమిటీని మంగళవారంనాడు ఎన్నుకున్నారు. గౌరవ



అధ్యక్షుడు ఎండి భాష, అధ్యక్షులు మోటు సత్యం వడ్లకొండ, ఉపాధ్యక్షులు పర్షసి దేశ్ రంగురాజు, కొలిపాక శీను ప్రధాన కార్యదర్శి ఎ. హరిబాబు, ఆర్. నరేష్, కోశాధికారి, ఎం.డి. రజాక్, టీ. బిక్షపతి, ప్రచార కార్యదర్శి ఎండి ఆజం, ముఖ్య సలహాదారులు రోడ్డ సుధాకర్, సలహాదారులు పి. శ్రీను. బి. శ్రీను, డి. పరమేష్. సి.హెచ్. శ్రీను, జి. బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## థర్డ్ వేవ్ ముగిసింది, పిల్లలను పాఠశాలలకు పంపండి

### యాదగిరి శేఖర్ రావు

**కరీంనగర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** తెలంగాణలో థర్డ్ వేవ్ ముగిసిందని ఇప్పటి నుంచి ఎటువంటి ఆంక్షలు ఉండవని తెలంగాణ ప్రజలందరూ ఊపిరి పీల్చుకునే సమయం వచ్చిందని హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు తెలియజేయడం జరిగింది. కాబట్టి తల్లిదండ్రులారా మీరు మీ పిల్లలను నిస్సంకోచంగా పాఠశాలలకు పంపించండని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తల్లిదండ్రులు నిర్భయంగా మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది కాబట్టి వారిని పాఠశాలకు సక్రమంగా పంపించి వారి భవిష్యత్తును తీర్చి దిద్దుతారని భావిస్తున్నాము అన్నారు.





మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామం నుండి రెండు ఆటోలలో అక్రమంగా 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా బియ్యం, రెండు ఆటోలను పట్టుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపిన ఎస్ఐ, పాల్గొన్న పోలీస్ సిబ్బంది

## డ్రగ్ పై ఎక్సైజ్ శాఖ అవగాహన సదస్సు

**ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** డ్రగ్ పై ఎక్సైజ్ శాఖ నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎంపిపి చిలుక రవీందర్ పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఎంపిపి డ్రగ్స్ పై




మాట్లాడుతూ.... "గంజాయి వద్దు – ఆరోగ్యము ముద్దు" అని గ్రామంలో ఎక్కడ అయిన గంజాయి వనాలు పెంచినట్లతే గ్రామములోని యువత ముందుండి అట్టి సమాచారము మాకు తెలిపినట్లతే మేము ఎక్సైజ్ శాఖ వారి దృష్టి కి తీసుకెళ్లడం జరుగుతుందని యువత డ్రగ్ కి బానిస కావద్దని చెడు అలవాట్లని దగ్గరకు రానివ్వవద్దని యువత సన్మార్గము లో నడచి తల్లి తండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భముగా తెలియజేసినారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ స్వరూప, ఎంపిఓ జగన్ మోహన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ స్టేషన్ ఎస్ఐ కే స్వప్న, కానిస్టేబుల్ అశోక్, అనిల్ వివిధ గ్రామ పంచాయతి కార్యదర్శులు మొదలగు వారు పాల్గొన్నారు.

## కేసీఆర్ సభను విజయవంతం చేయండి

### - జడ్పీ చైర్మెన్ సుధీర్ కుమార్

**వేలేరు ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** ఈ నెల 11 న జనగామలో జరిగే కేసీఆర్ సభకు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని జెడ్పీ చైర్మెన్ మారేపల్లి సుధీర్ కుమార్, జడ్పీటీసీ చాడ సరిత పిలుపునిచ్చారు. మంగళవారం సోడశపల్లిలో కార్యకర్తల సన్నాహక సమావేశంలో తెలిపారు. ముఖ్య అతిథిగా జడ్పీ ఛైర్మన్ హజరై మాట్లాడుతూ ప్రతి పక్ష నాయకులు చిల్లర మాటలు మాను కోవాలని హితవు పలికారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయని అన్నారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే భాధ్యత కార్యకర్తలదేనని అన్నారు. తెలంగాణ దేశానికే దిక్సూచి అని, వచ్చిన అవార్డులే ఇందుకు నిదర్శనం అని అన్నారు. అనంతరం జెడ్పీటీసి చాడ సరిత మాట్లాడుతూ మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరిజె నర్సింగా రావు, మంకిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మల్లికుదుర్ల సర్పంచ్ గోదెల రాజిరెడ్డి, ఉపసర్పంచ్ సురేష్, ప్రవీణ్, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, చాడ విజేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆదాం, బిల్ల యాదగిరి, ఎర్రబెల్లి గ్రామ సర్పంచ్ కవిత రాజ్ కుమార్, కన్నారం సర్పంచ్ మల్లిక రాజు, కమ్మర్ పేట సర్పంచ్ రమేష్, సర్పంచులు మాధవరెడ్డి, సంపత్, రామ్ చందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం బహిరంగ సభకు ప్రతి కార్యకర్త రావాలి

**చిల్పూర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** మండలంలోని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భుక్య రమేష్ నాయక్ ఆధ్వర్యంలో పలు గ్రామాల టిఆర్ఎస్ పార్టీ సన్నహక సమావేశం జరిగింది... మల్కాపూర్, చిల్పూర్, తీగల తండా, రాజవరం మరియు చిన్నపెండయ్యల గ్రామాల్లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ సన్నహక సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ు% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి మరియు డిసిసిబి డైరెక్టర్ %ు% చిల్పూర్ మండల ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... ఈ నెల 11న జనగామ జిల్లాలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభం కానున్న జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభించిన అనంతరం టిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు గ్రామ గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావలని కోరారు. ఈ కార్య క్రమంలో స్టేషన్ఘన్పూర్ మార్కెట్ వాయిస్ చైర్మన్ మాలోతు రమేష్ నాయక్ మారబోయిన ఎల్లయ్య, లొడెం రవీందర్, శీనివాసు, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ మరియు మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వలస కూలీల ఔదార్యం

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** ఆదిలాబాద్ కెరమెరి మండలంలోని బోల్ పథర్ ఊరు నుండి వచ్చిన వలస కూలీలు గోవింద్, బాలాజీ, పరుశురాం, గణేష్, విఠల్, గజానంద్, అజయ్, మారుతీ లు. రాయికల్ మండలం రాజ్ నగర్ గ్రామ సమీప ఫారెస్ట్ లో బౌండరీ ప్రభుత్వ పనుల నిమ్మిత్తం 25 రోజుల కింద వచ్చినారు. మొన్నటి వరకు స్కూల్ కి సెలవులు వాళ్ళు రాజ్ నగర్ తండా స్కూల్ వరండాలో ఆరుబయట చలిలో నిదరించారు. స్కూల్ స్టార్ట్ అవడంతో అక్కడ హెడ్ మాస్టర్ వాళ్ళు ఆరు బయట పడుకోవడం చూసి వాళ్ళు పడుకోవడానికి వంట రూమ్ ఇచ్చారు. రాజనగర్ తండా స్కూల్ నందు బోరింగ్ గద్దె గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్నది.స్వతహాగా రాజనగర్ తండాలో ఉన్న వాళ్ళు కూడా కూలిలే కానీ ఎన్నడూ వాళ్ళు ఊర్లో ఉన్న తమ స్కూల్ లో శిథిలావస్థలో నున్న బోరింగ్ గద్దె గురించి పట్టించుకోలేదు.కానీ వలస వచ్చిన కూలీలు వాళ్ళకి రాత్రి పడుకోవడానికి స్కూల్ లో వసతి ఇచ్చినందుకు కృతజ్ఞతతో అక్కడి హెడ్ మాస్టర్ ని సర్ కేవలం ఇటుకలు, సిమెంట్ తెప్పించడి మేము బోరింగ్ గద్దెని కట్టించి వెల్లుతాము అని చెప్పడంతో సదరు హెడ్ మాస్టర్ వాళ్లకి మెటీరియల్ ఇవ్వడంతో ఒక్క రోజూ రాత్రి అంతా కష్టపడి బోరింగ్ గద్దె తో పాటు బోరింగ్ నీళ్లు వృధా కాకుండా చిన్న ఇంకుడు గుంతను కట్టించి ఇచ్చారు. అందులో ఉన్న కూలిలో దాదాపు అందరు డిగ్రీ వరకు చదువుకున్న వాళ్ళు కావడం విశేషం. వాళ్ళని అడిగితే సర్ డిగ్రీ వరకు చదువుకున్నాము జాబ్ ల కొరకు చూడకుండా ఈ వర్క్ నేర్చుకున్నాము సంవత్సరం లో దాదాపు అన్ని రోజులు చేసేంత చేతి నిండా పని ఉంది. కానీ చదువు అన్న, బడి అన్న మాకు ఇష్టం సర్. అందుకే బడిలో ఉన్న రోజులు శిథిలావస్థలో ఉన్న "బోరింగ్ గద్దెని బాగుచేయాలి అనుకున్నాం, చేశాం" అని చెప్పినారు. వారు చేసిన పనికి అందరూ ప్రశంసిస్తున్నారు.





## సిసి రోడ్డు నిర్మాణ పనులు శంకుస్థాపన

**కథలాపూర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** మండలంలోని చింతకుంట గ్రామంలో రూ.5 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ భైర హేమలత మల్లేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. సీసి రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భైర హేమలత మల్లేష్లు మాట్లాడుతూ.... గ్రామాభివృద్ధిలో భాగంగా రోడ్లు, కాలువలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం భూమయ్య,ఉప సర్పంచ్ లోక నర్సా రెడ్డి, వార్డ్ మెంబర్లు, రెబ్బస్ శంకర్, కాటిపెల్లి శశి, కట్ట శంకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న పాలకవర్గం

### జగిత్యాల మున్సిపల్ ప్రగతి నివేదికను ఆవిష్కరించిన మంత్రి కేటిఆర్
### ఛైర్పర్సన్, పాలక వర్గాన్ని అభినందించిన కేటిఆర్

**జగిత్యాల/ హైదరాబాద్ ఫిబ్రవరి 08(ప్రజామంటలు):** జగిత్యాల మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం పనిచేయడం అభినంధనియమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. జగిత్యాల పురపాలక సంఘం బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గడిచిన రెండు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన "ప్రగతి నివేదిక" ను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ , సీడీఎంఏ సత్యనారాయణతో కలిసి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ మంగళవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ.... ఒకప్పటి మున్సిపల్ పాలనకు టీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన కాలంలో జరిగిన అభివృద్ధికి ఏంతో తేడా ఉందని కితాబిచ్చారు. హరితహారం, ఓపెన్ జిమ్ ల ఏర్పాటు, వైకుంటదామాల పునర్నిర్మానాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో జగిత్యాల మున్సిపాలిటీ ప్రగతి సాధించింధన్నారు. ఈ సంధర్భంగా మంత్రి కెటిఆర్ మున్సిపల్ ఛైర్పర్సన్ భోగ శ్రావణితో పాటు పాలకవర్గాన్ని అభినందించారు. జగిత్యాల పట్టణాభివృద్ధికి తమకు ఎల్లవేళలా సహకరిస్తున్న మంత్రి కేటీఆర్ కు మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రావణి ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రవి, కమిషనర్ జి.స్వరూప రాణీ, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కరీంనగర్ నగర రూపురేఖలు మారుతున్నాయి

### మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** రానున్న రెండేళ్లలో కరీంనగర్ ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు వెల్లడించారు. పట్టణంలోని పలు డివిజన్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ తో పాటు, వెంకటేశ్వర కాలనీ స్వాగత తోరణ నిర్మాణ పనులకు మంత్రి గంగుల కమలాకర్ భుమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.... కరీంనగర్ పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.. తమకు ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నగరంలోని ప్రతి డివిజన్ ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఇప్పటికే నగర వ్యాప్తంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, విశాలమైన రోడ్లు, రోడ్డు మధ్యలో అందమైన డివైడర్లు, ఫూట్ పాత్ లు నిర్మించమని గుర్తు చేశారు.12వ డివిజన్ లోని నూతనంగా ఏర్పడ్డ వెంకటేశ్వర కాలనీలలోని అన్ని రోడ్లను ,డ్రైనేజి లను నిర్మిస్తామని ఇప్పటికే ఈ డివిజన్ అభివృద్ధికి 2 కోట్ల నిధులు కేటాయించమని అభివృద్ధి పనులు కొనసాగుతున్న విషయం గుర్తు చేశారు. మరో 3 కోట్ల నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. స్వాగత తోరణ నిర్మా నాణానికి తాను సొంతంగా 5లక్షలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు కార్పొరేటర్ తోట రాములు వెంకటేశ్వర కాలనీ దెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అన్నాడి కృష్ణారెడ్డి , ప్రధాన కార్యదర్శి బత్తిని సంపత్ గౌడ్ రవికుమార్, మద్ది రమేష్ గౌడ్, గుగ్గిళ్ల జయశ్రీ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా రథసప్తమి

### శ్రీనివాసనగర్లోని వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు
### తాళ్ళతో రథాన్ని లాగిన భక్తులు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** శ్రీనివాసనగర్ లోని శ్రీగిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయానికి విచ్చేసిన వందలాది మంది భక్తులు రథయాత్రలో పాల్గొని స్వామి వారి నామా స్మరణ చేశారు. దారి వెంట అశేష భక్తజనులు మంగళ హారతులతో స్వామి వార్లకు స్వాగతం పలుకుతూ రథోత్సవ వేడుకల్లో భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోశ్చరణాలు, మేళతాళాలు, బాజా భజంత్రీల మధ్య పట్ట వస్త్రాలతో అలంకరించిన పద్మావతి, గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించిన రథంపై పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు తాళ్ళతో రథాన్ని లాగుతూ...స్వామి వారి కీర్తనలను ఆలపించారు. ప్రత్యేకంగా అలంకరించిన ఏడు శ్వేత అశ్వాలు ( తెల్లని గుర్రాలు ) స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. రథశిల్పి సింహాద్రి గణపతి ఆచారి రథసారధిగా వ్యవహరించారు.

కార్య క్రమంలో కార్పొరేటర్ సామల హేమ, సీఐ నరేశ్, ఆలయ ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ టి. వేణుగోపాల రావు, ఈవో రాజేశ్ కుమార్, ఆలయ ప్రతి నిధులు ఆత్మా రామ సూర్య సుబ్రహ్మణ్యం, బాలభాస్కర్, కేకే లక్ష్మీనారా యణ, బీవీ రాధాకృష్ణ, గోపాలకృష్ణ నారాయణన్, శివ శంకరన్, సుజయ్ ప్రకాశ్, జేఆర్ ఉమేశ్, మాటూరి రాము, శ్రీనివాసరావు, గాయత్రితో పాటు పలువురు ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొన్నారు.





### మెడికల్ కాలేజీ సాధనకై 11న జనగామ

## స్వచ్ఛంద బంద్, జెఎసి పిలుపు

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** ఈనెల 11వ తేదీన జనగామకి సిఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజ్ మంజూరు చేయాలని జెఎసి 48 గంటల సమయం ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంతో అదే రోజు స్వచ్ఛంద బంద్ కు పిలుపునిచ్చింది. జెఎసి ఆధ్వర్యంలో కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ.... మంత్రి దయాకర్ రావు కెసిఆర్ మెడికల్ కాలేజీ ప్రకటన చేయలేదని మాట్లాడిన వ్యాఖ్యలను వెనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా 11న జెఎసి స్వచ్ఛంద బంద్ కొనసాగుతుందని, ప్రజలు, వ్యాపారులు అన్ని సంఘాలు బంద్ విజయవంతం చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. సాదిక్ అలీ మాట్లాడుతూ కెసిఆర్ హామీ ఇవ్వకుంటే మెడికల్ కాలేజి మాకొద్దని విజ్ఞప్తి చేసారు. రెడ్డి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ జెఎసి, ప్రజలు కెసిఆర్ పర్యటనని ఆహ్వానిస్తు న్నామని, కెసిఆర్ వచ్చి జనగామ పరిస్థితులు చక్కదిద్దాలని విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలోఎస్.పి నిర్మాల రత్నం, జెరిపోతుల కుమార్, టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్, జనసేన పార్టీ ఆంజనేయులు, ఎస్.ఎఫ్. ఐ జిల్లా అధ్యక్షుడు ధర్మభిక్షం, ఎన్ ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చందన, జిల్లా అధ్యక్షుడు అభి గౌడ్ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నర్ర నవీన్, జెఎసి నాయకులు పెట్లోజు సోమేశ్వరచారి, తుంగ కౌశిక్, సుభాష్, కమలాకర్, గుగ్గిళ్ల శంకర్ పాల్గొన్నారు.



## విగ్రహాల తయారీ కేంద్రాలను సందర్శించిన మంత్రి కొప్పుల

**న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో సుప్రసిద్ధ వ్యక్తుల విగ్రహాలను తయారు చేసే స్టూడియోలను సందర్శించారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరాన దేశంలో మరెక్కడా కూడా లేనివిధంగా మహనీయులు, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మంగళవారం ఉదయం ఢిల్లీకి చేరుకుని అక్కడ ఉన్న పలు విగ్రహాల తయారీ స్టూడియో లను సందర్శించారు. వివిధ విగ్రహాల తయారీకి వాడుతున్న వస్తువులు, పరికరాలు, పనిలో నిమగ్నమైన వారి అనుభవం, నైపుణ్యం, పూర్తయ్యేందుకు పట్టే సమయం, ఉపయోగిస్తున్న టెక్నాలజీ, అక్కడ నుంచి ఆయా ప్రాంతాలకు తరలించడం ఎలా అనే విషయాల గురించి నిపుణులను అడిగి తెలుసు కున్నారు. క్షుణ్ణంగా పరిశీలించారు.







## ప్రధాని సంసద్ యోజనలో ఆదర్శ గ్రామంగా మాజీ ప్రధాని పీవీ స్వగ్రామం వంగర

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం హుస్నాబాద్ నియోజక వర్గంలోని మాజీ ప్రధాని పీవీ స్వగ్రామం వంగర గ్రామంను ప్రధాని సంసద్ ఆదర్శ గ్రామ యోజన పథకంలో భాగంగా ఎంపిక చేశారు. సోమవారం వంగర గ్రామంలో గ్రామ సమస్యలు మరియు అభివృద్ధిపై డిఆర్డిఓ ఏ. శ్రీనివాస్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి సంసద్ ఆదర్శ గ్రామ యోజన పేజ్ 2 కింద వంగర గ్రామంను రాజ్యసభ సభ్యులు కెప్టెన్. లక్ష్మీకాంతారావు ఎంపిక చేసారని తెలిపారు. గ్రామాలను విడతల వారీగా ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వంగర గ్రామమును ప్రధాని మంత్రి సంసద్ ఆదర్శ గ్రామ యోజనలో ఎంపిక చేశారని తెలిపారు. గ్రామంలో జరిగే పనులను, సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, ఎంపీడీఓ లంకపల్లి భాస్కర్, గ్రామ సర్పంచ్ ఆలూరి రజిత, ఎంపీటీసీ కౌంసల్య వీరారెడ్డి, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** రాజ్యాంగాన్ని అవమానపర్చిన సిఎం కెసిఆర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దళిత శక్తి ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో ఆర్.టి.సి చౌరస్తాలో 2 వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. రిలే నిరాహార దీక్షకు కౌన్సిలర్ ముస్యాల చందర్, బి.ఎస్.పి నాయకులు నిర్మలరత్నం, జేరిపోతుల కుమార్, బిజెపి నాయకులు ఉడుగుల రమేష్,దేవరాయ ఎల్లయ్య, సాధిక్ అలీ, ప్రవీణ్ కుమార్, రచ్చ సోమనాధ్, జి. కృష్ణ సంఘిభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిరంజీవి మహారాజ్, జిల్లా కార్యదర్శి రాజు మహారాజ్, మండల అధ్యక్షులు శేఖర్ మహారాజ్, ప్రశాంత్ మహారాజ్, కమలాకర్ మహారాజ్,వి. మహారాజ్. మధు, మహారాజ్, పరశురామ్ మహారాజ్, రవి మహారాజ్, అనిల్ మహారాజ్ పాల్గొన్నారు.




## అవయవదానంతో నలుగురికి ప్రాణదానం

### తాను మరణించి నలుగురికి పునర్జన్మ
### బ్రతికి ఉండగా రక్త దానాలు, సేవా కార్యక్రమాలు

**రామడుగు ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ రామడుగు మం. రంగసాయపల్లె కు చెందిన యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, గంగసాని శ్రీనివాస్ రెడ్డి(కిట్టు) గారు రోడ్డు ప్రమాదంలో మరణించగా, మరణం తరువాత కూడా నలుగురికి ఉపయోగపడే సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో అవయవ దానం చేశారు.



## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**మల్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** మల్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు గంజాయి నిర్మూలన పై జగిత్యాల అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. గంజాయి వల్ల కలిగే దుష్ప్రయోజనాల గురించి వివరించారు. గ్రామాల్లో గంజాయి విక్రయాలపై నిఘా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మిట్టపెల్లి విమల సుదర్శన్, ఎంపీడీవో శైలజ రాణి, తహశీల్దార్ సుజాత, ఎక్సైజ్ సిఐలు ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**మల్లాపూర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, వాల్గొండ నుండి మెట్పల్లి కి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలుసుకోగా నడికుడా వద్ద నాలుగు ఇసుక ట్రాక్టర్ల ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. అందులో ఒకటి వాల్గొండ చెందినది కాగా మిగతా మూడు ట్రాక్టర్లు మెట్పల్లికి చెందినవి అని ఎస్ఐ నవీన్ తెలిపారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com